


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ఇది సంస్కరణల 'ఫలితం'!


పెరిగిన ఇంటర్ ఉత్తీర్ణతపై సీఎం వ్యాఖ్య

2

## పర్యావరణ ఉద్యమానికి తీరని లోటు

వనజీవి రామయ్య మృతిపై సీఎం చంద్రబాబు

# టూరిజం సర్క్యూట్‌లోకి ఒంటిమిట్ట



- ఆధ్యాత్మిక వాతావరణాన్ని మెరుగుపర్చాలి
- భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలి
- అన్న ప్రసాద భవన నిర్మాణం చేపట్టాలి
- మతపరమైన టూరిజం స్పాట్‌గా అభివృద్ధి
- తొలుత బృహత్తర ప్రణాళిక సిద్ధం చేయండి
- ఒంటిమిట్ట అభివృద్ధిపై సమీక్షలో సీఎం చంద్రబాబు

2

## మంత్రి లోకేష్ సంకల్పం..

# కార్యరూపం!



- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలు
- ఇంటర్మీడియేట్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం
- ఒకేషనల్ కోర్సుల్లోనూ రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత
- మంత్రి లోకేష్ చర్యలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పెరిగిన ప్రమాణాలు

3

## పార్టీ మనుగడ కోసం..

# నిత్యం వైసీపీ నీచపు కుట్రలు



- టీటీడీ గోశాలలో ఆవుల మృతిపై దుష్ప్రచారం
- 100 ఆవులు మృతి చెందాయంటూ కరుణాకర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు
- ఆయన చూపించిన ఆవుల ఫొటోలు ఇక్కడివి కావు
- గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగింగ్
- గోవుల ఆరోగ్యంపై ప్రతిరోజూ పర్యవేక్షణ
- జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ స్పష్టీకరణ

2

## ఇంటర్‌లో గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత

- విద్యాశాఖ మంత్రి లోకేష్ హర్షం
- విద్యార్థులు, అధ్యాపకుల కఠోరశ్రమే కారణమని అభినందనలు

3

నేడు 832 మందికి

## మంత్రి లోకేష్ పట్టాల పంపిణీ

- 100 పడకల ఆసుపత్రికీ నేడే శంకుస్థాపన

3

## కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుకు..

# జగన్ రెడ్డి భారీ కుట్ర



- సాక్షిలో తప్పుడు రాతలతో విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం
- హరినాథ్‌రెడ్డి కోసం టీటీడీ ప్రతిష్టను దిగజార్చేందుకు కరుణాకర్ రెడ్డి పన్నాగం
- వంద గోవులు మరణించాయంటూ అసత్య ప్రచారం
- అన్యమతం అనుసరిస్తూ.. నాస్తికుడినని చెప్పుకునే కరుణాకర్ రెడ్డి టీటీడీపై విషం చిమ్ముతున్నారు
- జగన్ రెడ్డి కుయుక్తులను ప్రజలు నమ్మబోరు
- మీడియా సమావేశంలో మంత్రి కొల్లు

5

## టీటీడీ గోశాలపై ఆరోపణలు అర్థరహితం, నిరాధారం



- వెంకటేశ్వర స్వామి నల్లరాయి.. పీకేస్తే పోతుందని గతంలో కరుణాకర్‌రెడ్డి మాట్లాడలేదా
- తప్పుడు ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ నీచ రాజకీయం
- మంత్రి డోలా ధ్వజం

5

# వక్ఫ్ నిర్వహణ ముస్లింల చేతుల్లోనే ఉంటుంది




- చంద్రబాబు సూచనతోనే జేపీసీకి వక్ఫ్ బిల్లు
- టీడీపీ సూచించిన సవరణలకు ఆమోదం మా విజయమే
- రెండు నాలుకల ధోరణి వైసీపీదే
- లోక్‌సభలో వ్యతిరేకించి రాజ్యసభలో ఓకే చెప్పిన వైసీపీ ఎంపీలు
- కూటమి ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు హాస్యాస్పదం
- టీడీపీ చేపట్టిన విప్లవాత్మకమైన సంస్కరణలతోనే మైనారిటీలకు మేలు
- మైనారిటీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.5434 కోట్ల మేర భారీగా నిధులు
- వైసీపీ విమర్శలపై నిప్పులు చెరిగిన మంత్రి ఫరూక్
- మైనార్టీల సంక్షేమానికి అమలు చేస్తున్న విధానాలను వివరించిన మైనారిటీ మంత్రి

4

# ఇది సంస్కరణల 'ఫలితం'!

## పెరిగిన ఇంటర్ ఫలితాలపై ముఖ్యమంత్రి వ్యాఖ్య



అమరావతి (చైతన్య రథం): ఏపీలోని ఇంటర్ విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన విద్యా సంస్కరణల వల్ల మంచి ఫలితాలు అందరంపైనా సంతోషం వ్యక్తం చేశారు. ఈమేరకు 'ఎక్స్' వేదికపై పోస్టు పెడుతూ.. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఉత్తీర్ణతలో ఈసారి దశాబ్దకాలంలో అత్యధిక పెరుగుదల (ద్వితీయ సంవత్సరం 69శాతం, మొదటి సంవత్సరం 47శాతం) సాధించడం సంతోషంగా ఉంది. ఇది గత ఏడాదితో పోలిస్తే వరుసగా 11శాతం, 9శాతం మెరుగుదలను సూచిస్తోంది. విద్యారంగంలో ప్రవేశపెట్టిన.. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్ పంపిణీ, మధ్యాహ్న భోజనం, కేంద్రీకృత మూల్యాంకనాలు- పర్యవేక్షణ, కొత్త సమయాలు, 100రోజుల విజయ కార్యక్రమం, తరగతివారీగా వాట్సాప్ గ్రూపులు, కెరీర్ కౌన్సెలింగ్ వ్యవస్థ వంటి విప్లవాత్మక సంస్కరణలు ఏపీలోని విద్యార్థులు అద్భుత ఫలితాల సాధించడానికి అవకాశమిచ్చాయి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.





విజయవాడలో శనివారం మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు కుమారుడు నిహార్ - నర్మదల నిశ్చితార్థానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

### రాముడి ధర్మయుద్ధంలో హనుమ పాత్ర కీలకం: చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): భక్తి ప్రపత్తులతో పెద్దఎత్తున హనుమజ్జయంతి జరుపుకున్న తెలుగు ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'అంజనీపుత్రుడైన హనుమంతుడి ఆశీర్వాదంతో ప్రజలకు సకల శుభాలు కలగాలని ప్రార్థిస్తున్నా. రామ భక్తుడైన హనుమంతుడు మహా శక్తిమంతుడు.

సకల జనుల సంక్షేమం కోసం రాముడు చేసిన ధర్మయుద్ధంలో హనుమంతుడి పాత్ర ఎంతో కీలకం. అలాంటి హనుమ మన జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ.. మీకు మీ కుటుంబసభ్యులకు మరొక్క మారు హనుమజ్జయంతి శుభాకాంక్షలు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## పర్యావరణ ఉద్యమానికి తీరని లోటు

### వనజీవి రామయ్య మృతిపై సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు 'ఎక్స్' వేదికపై పోస్టు పెడుతూ.. 'వనజీవి రామయ్య మరణ వార్త తెలిసి తీవ్ర విచారానికి లోనయ్యాను. ఒక వ్యక్తిగా ఉండి... పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన రామయ్య కృషి స్ఫూర్తిదాయకం. నేటి తరానికి రామయ్య ఆదర్శప్రాయుడు. ఆయన మరణం పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. వనజీవి రామయ్య ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## ఆయన మార్గం భావితరాలకు ప్రేరణ

### - వనజీవి రామయ్య మృతికి మంత్రి లోకేష్ సంతాపం

అమరావతి (చైతన్యరథం): వనజీవి రామయ్య మృతి పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం బాధాకరమన్నారు. "వృక్షో రక్షతి రక్షితః" అన్న ఆయన జీవన సందేశమే ఆయన జీవిత సారాంశం. చెట్లను మన వంశపారంపర్యంగా భావించి, వాటిని సంరక్షించడం ద్వారా మన భవిష్యత్తును కాపాడతామని చెప్పిన ఆయన, అసలైన పర్యావరణ యోధుడు. ఆయన శ్రమ, త్యాగం వలన ఎన్నో వేల ఎకరాల అడవుల పునరుద్ధరణ జరిగింది. పద్మశ్రీ అవార్డు ఆయన సేవలకు ఒక గుర్తింపు మాత్రమే, కానీ ఆయన చూపించిన మార్గం ఎన్నో తరాలకు ప్రేరణగా నిలుస్తుంది. మనందరం ఆయన చూపించిన మార్గాన్ని అనుసరిస్తే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని పేర్కొంటూ ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# టూరిజం సర్క్యూట్‌లోకి ఒంటిమిట్ట

- ఆధ్యాత్మిక వాతావరణాన్ని మెరుగుపర్చాలి
- భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలి
- అన్న ప్రసాద భవన నిర్మాణం చేపట్టాలి
- మతపరమైన టూరిజం స్పాట్‌గా అభివృద్ధి
- తొలుత బృహత్తర ప్రణాళిక సిద్ధం చేయండి
- ఒంటిమిట్ట అభివృద్ధిపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ఒంటిమిట్టను ఆధ్యాత్మిక గమ్యస్థానంగా మార్చేందుకు బృహత్తర ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కడప జిల్లా ఒంటిమిట్ట క్షేత్రంలో శ్రీ సీతారామ కల్యాణం విజయవంతంగా నిర్వహించిన అనంతరం ఒంటిమిట్ట ఆలయ అభివృద్ధి, యాత్రికుల సౌకర్యాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో జె శ్యామలరావు, కడప కలెక్టర్ శ్రీధర్ ఇతర అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆలయాన్ని సందర్శించే యాత్రికుల సంఖ్య ఎక్కువగా ఉందని, పెరుగుతున్న యాత్రికుల సంఖ్యకు తగినవిధంగా సౌకర్యాలను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒంటిమిట్ట క్షేత్రం అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. తిరుపతి కాణిపాకం- తాళ్లపాక , గండికోట (నైట్ హాల్ట్) - ఒంటిమిట్ట మరియు శ్రీకాళహస్తి, సర్క్యూట్‌లను 2 లేదా 3 రోజుల పర్యటనతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని టీటీడీ, టూరిజం శాఖను ఆదేశించారు. ఒంటిమిట్ట చెరువును సుందరీకరించి, బోటింగ్ సౌకర్యంతో మధ్యలో జాంబవంతుని విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. టీటీడీ, దాతలు, ప్రయివేట్ ఆపరేటర్ల ద్వారా ఒంటిమిట్టలో వసతి మెరుగుకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రామతీర్థం, లక్ష్మణతీర్థం యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తూ అభివృద్ధి చేయాలని, రామాయణం, హిందూత్వ విలువలను తెలిపే విధంగా పోతనగిరిపై శ్రీరామ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలన్నారు. ఒంటిమిట్టలో భక్తులందరికీ నిత్యాన్నదానం ప్రారంభించేందుకు అన్నప్రసాద భవనం నిర్మాణం, ఒంటిమిట్టను ఆధ్యాత్మిక క్షేత్రంగా, మతపరమైన టూరిజం సర్క్యూట్‌లో భాగంగా చేయడానికి ఆలయం, పరిసర ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని మెరుగుపరచడానికి, యాత్రికుల సౌకర్యాలను మెరుగుపరచడానికి ఒక బృహత్తర ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు.

# పార్టీ మనుగడ కోసం.. నిత్యం వైపీసీ నీచపు కుట్రలు

- టీటీడీ గోశాలలో ఆవుల మృతిపై దుష్ప్రచారం
- 100 ఆవులు మృతిపై కరుణాకర్ రెడ్డి ఆరోపణలు పూర్తి అవాస్తవం
- ఆయన చూపించిన ఆవుల ఫొటోలు ఇక్కడివి కావు
- గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగింగ్
- గోవుల ఆరోగ్యంపై ప్రతిరోజూ పర్యవేక్షణ
- జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): టీటీడీ గోశాలలో గోవులు చనిపోతున్నాయన్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని, ఇలాంటి దుష్ప్రచారం ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దిగజార్చే కుట్రలు జరుగుతున్నాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ స్పష్టం చేశారు. తిరుమలలో గోవులను దేవతల రూపంగా భావించి, పరమ పవిత్రతతో పూజించి పరిరక్షిస్తున్నామని తెలిపారు. గోశాలలో వందలాది గోవులకు మంచి ఆహారం, వైద్యం, సంరక్షణ అందుతోంది. గోవుల మరణాలు జరిగినట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అబద్ధం. గోశాలలో వృద్ధాప్యం, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయి. ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుంది. కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్‌లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పల్లా స్పష్టం చేశారు.


### దుష్ప్రచారాలపై కఠిన చర్యలు

అబద్ధాల మీద రాజకీయ మనుగడ సాగిస్తున్న వైసీపీ ఇలాంటి నీచపు ప్రచారాలతో తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా కుట్రలు చేస్తోంది. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అత్యాధునిక సదుపాయాలతో గోశాల నిర్వహణ జరుగుతోంది, ప్రతి గోవుకు ప్రత్యేకంగా మెడికల్ చార్ట్ కూడా తయారు చేస్తున్నారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగింగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షిస్తుంటే, ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎవరైనా దుష్ప్రచారాలు చేస్తే, వారి మీద కఠిన చర్యలు తీసుకోవడానికి టీటీడీ సిద్ధంగా ఉందని పల్లా హెచ్చరించారు.

### మారని వైసీపీ వికృత వైఖరి

తిరుమల పర్యాటకులకు, భక్తులకు గోశాలలో జరిగే సేవా కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పించాలని టీటీడీ యోచిస్తోంది. ప్రతిష్ఠాత్మకమైన తిరుమల పుణ్యక్షేత్రం గౌరవాన్ని కాపాడడం ప్రతి భక్తుని బాధ్యత, దయచేసి వదంతులను నమ్మవద్దు. తాను నాస్తికుడినని గతంలో స్వయంగా కరుణాకరరెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా? అటువంటి వ్యక్తిని టీటీడీ ఛైర్మన్‌గా నియమించిన జగన్ రెడ్డి అనేక అరాచకాలకు పాల్పడ్డాడు. మనుగడ కోల్పోతున్న పార్టీని బతికించుకోవడానికి నిత్యం ఏదో ఒక బూటకపు మాటలతో పబ్బం గడుపుకుంటున్న వైసీపీని ప్రజలు ఛీత్కరించుకుంటున్నా వాళ్ళ వికృత వైఖరి మాత్రం మార్చుకోవటం లేదు. చివరకు దేవుడిని కూడా వదలకుండా నీచపు రాజకీయాలు చేస్తున్నారు. జగన్ రెడ్డి డైరెక్షన్‌తో మత విద్వేషాలు రెచ్చగొడుతూ, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు పల్లా విజ్ఞప్తి చేశారు.

# మంత్రి లోకేష్ సంకల్పం.. కార్యరూపం!



- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలు
- ఇంటర్మీడియట్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం
- ఒకేషనల్ కోర్సుల్లోనూ రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత
- మంత్రి లోకేష్ చర్యలతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పెరిగిన ప్రమాణాలు

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ప్రైవేటు కాలేజీలకు దీటుగా తీర్చిదిద్దుతా మనే విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పం కార్యరూపం దాలుస్తోంది. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు వచ్చింది. ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఫలితాలే ఇందుకు నిదర్శనం. గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పెరిగింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రమాణాల పెంపునకు మంత్రి నారా లోకేష్ తీసుకున్న చర్యలే ఇందుకు కారణం.

### పెరిగిన ఉత్తీర్ణత శాతం

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత పదేళ్లలో ఎన్నడూలేని విధంగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఇంటర్మీడియట్ రెండో ఏడాదిలో గత పదేళ్ల కంటే రికార్డు స్థాయిలో ఈ ఏడాది అత్యధికంగా 69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి ఏడాది పరీక్షల్లో గత పదేళ్లతో పోలిస్తే రెండో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల్లో అత్యధికంగా 47 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ, ప్రైవేటు మొత్తంగా ఇంటర్మీడియట్ ఫలితాలు చూసుకుంటే గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో అత్యధికంగా 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో రికార్డు స్థాయిలో అత్యధికగా 83 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

### ఒకేషనల్‌లోనూ రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత

ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సుల్లోనూ గతపదేళ్లతో పోలిస్తే రికార్డు స్థాయిలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల విషయా నికి వస్తే ఇంటర్మీడియట్ ఒకేషనల్ మొదటి ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 64శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ఒకేషనల్ రెండో ఏడాది లో గతపదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయి లో అత్యధికంగా 82శాతం ఉత్తీర్ణత నమోదైంది.

### గణనీయమైన మార్పు

విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు చోటుచేసుకుంది. ఫలితంగా రికార్డు స్థాయిలో ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణతా శాతం పెరిగింది. వైసీపీ హయాంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ రద్దు చేసింది. నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించారు. అదేవిధంగా ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేశారు. ఐదేళ్ల తర్వాత 2024లో 217 మంది ప్రిన్సిపాల్స్‌కు ప్రమోషన్లు ఇచ్చారు. 2024, అక్టోబర్ నుంచి సెంట్రలైజ్డ్ అసెస్‌మెంట్ చేయించారు. అంతర్గత పరీక్షల్లో విద్యార్థుల ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించ డంతో పాటు విశ్లేషించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనివేళలను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెంచారు. వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించి వెనుకబడిన విద్యార్థులను కేటగిరీలుగా విభజించడంతో పాటు స్టడీ మెటీరియల్ అందించి వారికి వెన్నుదన్నుగా నిలిచారు. మూడు పేరెంట్ టీచర్ మీటింగ్‌ల నిర్వహణతో పాటు విద్యార్థులందరికీ ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. జరుగుతున్న సిలబస్‌పై వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటుచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేశారు. కేర్ టేకింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసి విద్యార్థుల అభ్యసన ఫలితాలు, అటెండెన్స్ బాధ్యతలను అప్పగించారు. మంత్రి నారా లోకేష్ చొరవతో ఇంటర్ కాలేజీల్లో సంస్కరణలు తీసుకురావడం ద్వారా విద్యార్థుల ఉత్తీర్ణణ శాతం గణనీయంగా పెరిగింది.

## ఇంటర్‌లో గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత

- విద్యాశాఖ మంత్రి లోకేష్ హర్షం
- విద్యార్థులు, అధ్యాపకుల కఠోరశ్రమే కారణమని అభినందనలు



అమరావతి (చైతన్యరథం): ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదయిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యా యని శనివారం ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. ఈ సంవత్సరం ఇంటర్మీడి యట్ ఫలితాల్లో గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైనందుకు ఆనందంగా ఉందన్నారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 70శాతం, రెండో సంవత్సరం ఫలితాల్లో 83శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. ప్రభుత్వ, ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థల్లో నడిచే విద్యా సంస్థల్లో ఫలితాల్లో మెరుగుదల ప్రత్యే కంగా కనిపించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెండో సంవత్సరం ఉత్తీర్ణత శాతం 69 శాతంగా నమోదు కాగా, ఇది గత 10 ఏళ్లలో అత్యధికం. మొదటి సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 47 శాతంగా ఉంది, ఇది గత పదేళ్లలో రెండవ అత్యధిక శాతం. ఈ విజయానికి విద్యార్థులు, జూనియర్ అధ్యాపకులు, విద్యా పురోగతికి కృషి చేసిన ప్రతి ఒక్కరి కఠినమైన శ్రమే కారణం. ఈ సారి ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థులు నిరాశ చెందవద్దు. దీనిని ఒక అడుగుగా భావించి, మరింత కృషి చేసి, మరింత బలంగా తిరిగి రావాలని కోరుకుంటు న్నాం. ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు. విద్యార్థులు నిరంతరం నేర్చుకుంటూ, ఎదుగుతూ, విజయాలు సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు. విద్యార్థులు తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో https://resultsbie.ap.gov.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. అలాగే, మన మిత్ర వాట్సాప్ నంబర్ 9552300009కి Hi మెసేజ్ పంపించి కూడా ఫలితాలను పొందవచ్చు.

## నేడు 832 మందికి మంత్రి లోకేష్ పట్టాల పంపిణీ

**- 100 పడకల ఆసుపత్రికీ నేడే శంకుస్థాపన**

అమరావతి (చైతన్యరథం): మన ఇల్లు – మన లోకేష్.. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13వ తేదీ, ఆదివారం మొత్తం 832 మంది లబ్ధిదారులకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శాశ్వత ఇంటిపట్టాలు పంపిణీ చేస్తారు. ఉదయం 10 గంటల నుండి మంగళ గిరి డాన్‌బాస్కో స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రాంగణంలో పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ కార్య క్రమం ప్రారంభమవుతుంది. ఉదయం జరిగే కార్యక్రమంలో మహానాడు –1 ప్రాంతానికి చెందిన 478 మందికి, పట్టాలు పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం జరిగే కార్యక్రమంలో డ్రైవర్స్ కాలనీకి చెందిన 119మందికి, సలాం సెంటర్ ప్రాంతానికి చెందిన 92 మందికి, ఉండవల్లి సెంటర్‌కు చెందిన 85 మందికి, సీతానగరం ప్రాంతానికి చెందిన 48మందికి,పద్మశాలీ బజార్‌కు చెందిన 9మందికి,ఉండవల్లిలో ఒకరికి మొత్తంగా 832 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇంటి పట్టాలు మంత్రి లోకేష్ అందజేస్తారు.

### 100 పడకల ఆసుపత్రికి నేడు శంకుస్థాపన

మంగళగిరిలో 100 పడకల ఆసుపత్రికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఆదివారం శంకుస్థాపన చేస్తారు. ఉదయం 8.00గం.లకు మంగళగిరి సమీపం చినకాకాని వద్ద వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మా ణానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఉదయం 9.00 గం.లకు మంగళగిరి పట్టణం టిడ్కో కాలనీలో దివీస్ లేబొరేటరీస్ సంస్థ ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి లోకేష్ ప్రారంభిస్తారు.



## ప్రజలపై హనుమంతుడి అనుగ్రహం ఉండాలి

**- మంత్రి లోకేష్ ఆకాంక్ష**

అమరావతి (చైతన్యరథం): హనుమాన్ జయంతి సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. శక్తి, భక్తి, ధైర్యం, సమయస్ఫూర్తికి ప్రతీక అయిన హనుమంతుడు అందరికీ ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. హనుమాన్ అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలపై ఉంటూ, కష్టాలు తొలగించి, ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం వెల్లివిరియాలని మంత్రి లోకేష్ కోరుకున్నారు.

## మే 12 నుంచి ఏపీ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

అమరావతి (చైతన్యరథం): మే 12 నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించబోతున్నట్లు ఏపీ ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మే 12 నుంచి మే 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రాక్టికల్ పరీక్షలు మే 28 నుంచి జూన్ 1 వరకు జరగనున్నాయి. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష జూన్ 4న, పర్యావరణ విద్య జూన్ 6న నిర్వహించనున్నారు.

# వక్ఫ్ నిర్వహణ ముస్లింల చేతుల్లోనే ఉంటుంది

- చంద్రబాబు సూచనతోనే జేపీసీకి వక్ఫ్ బిల్లు
- టీడీపీ సూచించిన సవరణలకు ఆమోదం మా విజయమే
- రెండు నాలుకల ధోరణి వైసీపీదే
- లోక్‌సభలో వ్యతిరేకించి రాజ్యసభలో ఓకే చెప్పిన వైసీపీ ఎంపీలు
- కూటమి ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు హాస్యాస్పదం
- టీడీపీ చేపట్టిన విప్లవాత్మకమైన సంస్కరణలతోనే మైనారిటీలకు మేలు
- మైనారిటీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.5434 కోట్ల మేర భారీగా నిధులు
- వైసీపీ విమర్శలపై నిప్పులు చెరిగిన మంత్రి ఫరూక్
- మైనార్టీల సంక్షేమానికి అమలు చేస్తున్న విధానాలను వివరించిన మైనారిటీ మంత్రి



అమరావతి (చైతన్యరథం): రెండు నాలుకల ధోరణి తెలుగుదేశం పార్టీ రక్తంలోనే లేదని, టీడీపీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ హయాం నుండి, నేటి దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వాలు స్పష్టమైన విధానాలను అమలు చేస్తున్నాయని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ చట్టం ఆమోదం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనతోనే బిల్లును కేంద్ర ప్రభుత్వం.. జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపించిందన్నారు. టీడీపీ సూచించిన సవరణలలో నాలుగింటిని జేపీసీ ఆమోదించడం, ముస్లిం మైనార్టీల పక్షాన టీడీపీ స్పష్టమైన పోరాట నిబద్ధతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. రెండు నాలుకల ధోరణితో వక్ఫ్ బిల్లుకు లోక్‌సభలో వ్యతిరేకించి, రాజ్యసభలో మద్దతుగా ఓటేసిన వైసీపీ, ఆ పార్టీ నాయకులు చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తుండడం హాస్యాస్పదంగా ఉందని ఫరూక్ ఎద్దేవా చేశారు. వక్ఫ్ బిల్లు విషయంలో తెలుగుదేశం పార్టీ అనుసరించిన విధానాలు, రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి చంద్రబాబు సారథ్యంలో ఇస్తున్న అత్యంత ప్రాధాన్యత, దేశంలోనే మైనార్టీల సంక్షేమానికి అత్యధిక బడ్జెట్ కేటాయించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందడానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్పష్టమైన విధానాలను మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విశదీకరించారు. అంశాల వారీగా పలు ప్రశ్నలకు స్పష్టతతో కూడిన సమాధానాలను ఇస్తూ, టీడీపీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను గట్టిగా తిప్పి కొట్టారు

## అంశాల వారీగా మంత్రి ఫరూక్ సమాధానాలు

***1. ఇటీవల కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టానికి సవరణలు చేసింది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ కూడా కొన్ని అభ్యంతరాలు లేవదీసిందంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?***

**మంత్రి జవాబు:** ఈ సవరణ బిల్లులో కొన్ని అవసరమైనవి ఉన్నాయి కొన్ని అనవసరమైనవి, కొన్ని మార్చవలసినవి ఉన్నాయి. అందువల్లనే మా తెలుగుదేశం పార్టీ కొన్ని అభ్యంతరాలను లేవదీసి, వక్ఫ్ అమెండ్‌మెంట్ బిల్లును జేపీసీకి రెఫర్ చేయవలసిందిగా కోరింది. మా పార్టీ కోరిక మేరకు బిల్లును జేపీసీకి కేంద్ర ప్రభుత్వం రెఫర్ చేసింది. లేకపోతే ఆనాడే అన్ని సవరణలతో బిల్లు చట్టం అయిపోయి ఉండేది.

***2. జేపీసీ ముందు మీ అభిప్రాయాలు వ్యక్తం చేశారా?***

**మంత్రి జవాబు:** ప్రజా ప్రతినిధులు, అధికారులు, న్యాయవాదులు, ఇస్లామిక్ స్కాలర్లు, మేధావులతో కూడిన బృందాన్ని హైదరాబాదులో జరిగిన జేపీసీ సమావేశానికి మా ప్రభుత్వం పంపించింది. మా బృందం వారి వాదనలను స్పష్టంగా జేపీసీకి విన్నవించింది.

***3. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వారితో, వివిధ జమాత్‌ల పెద్దలతో కూడా ఈ సవరణలపై మీ ప్రభుత్వం చర్చించినట్లుగా తెలిసింది. ఇది వాస్తవమేనా?***

**మంత్రి జవాబు:** అవును వాస్తవమే. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వారు, వివిధ జమాత్‌ల పెద్దలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, మైనార్టీ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధులు..నన్ను కలిసి వక్ఫ్ బిల్లుపై వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి చంద్రబాబుని దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం కల్పించాల్సిందిగా కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలపగా వెంటనే అంగీకరించారు. వారితో సమావేశమై వారి అభిప్రాయాలను సీఎం చంద్రబాబు తెలుసుకున్నారు.

***4. జేపీసీ వారు మీ పార్టీ అభిప్రాయాలను, అభ్యంతరాల్లో కొన్నింటికి అంగీకరించి సవరణలను ఆమోదించినట్లుగా తెలిసింది. వాటిని వివరిస్తారా ?***

**మంత్రి జవాబు:** కూటమి ప్రభుత్వం తరఫున సూచించిన సవరణలకు జేపీసీ ఆమోదం తెలిపింది. “వక్ఫ్ బై యూజర్” అనే ప్రొవిజన్‌ను, వెనుకటి కాలానికి కూడా వర్తించే వీలును (=వ్తీశీంజూవవ్షిఱజవశ్రీఎ) పూర్తిగా తొలగించాలని బిల్లులో సిఫారసు చేశారు. దీనికి మేము అభ్యంతరం తెలిపాము. వక్ఫ్ బై యూజర్ అనగా మతపరమైన, లేదా దాతృత్వ ప్రయోజనాల కోసం ఒక ఆస్తిని దీర్ఘకాలంనుండి ఉపయోగిస్తున్నప్పుడు, అధికార పత్రాలు లేకున్నా ఆ ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా గుర్తించడం. (ఉదాహరణకు చాలా కాలం నుండి మసీదులు, ఈద్గాలు, దర్గాలు, ముసాఫిర్ ఖానాలు, ఖబరస్తాన్‌లు, పీర్ల చావిడీలు... దేవాలయాలు, కోనేర్లు, చర్చిలు, శ్మశాన వాటికలతోపాటు గ్రామనత్తంలోగాని, ఇతర ప్రభుత్వ భూములలో గాని ఉండడం మీరు చూసే ఉంటారు. అక్కడున్న ప్రజల మతపరమైన అవసరాలు తీర్చడం కోసం పాలకులు ఇవన్నీ ఏర్పాటు చేసేవారు లేక ఏర్పాటుకు వీలు కల్పించేవారు. ఇప్పుడు కూడా ప్రభుత్వాలు ఈ పనులు చేస్తున్నాయి). ఈ విధంగా వినియోగంలో ఉన్న వాటికి ‘వక్ఫ్ బై యూజర్’ అనే ప్రొవిజన్‌లో వెనుకటి కాలానికి కూడా వర్తించే నిబంధనను తొలగించినట్లయితే విపరీతమైన సమస్యలు, వ్యతిరేకతలు, నష్టం వాటిల్లుతుంది. కాబట్టి ఈ సవరణలను ఉపసంహరించుకోవాలని మా పార్టీ కోరగా, జేపీసీ, కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకొని ఇదివరకే ఉన్న ఇటువంటి ఆస్తులు ఈ వక్ఫ్ సవరణల చట్టం 2025 అమలులోకి వచ్చేనాటికి రిజిస్టరైఉంటే, వివాదంలో లేని ఇటువంటి ఆస్తులన్నీ వక్ఫ్ ఆస్తిగానే ఉంటాయని బిల్లులో సవరణ చేశారు. దీనివలన పెద్ద విపత్తు తొలగిపోయింది. ఇది మా పార్టీ, ప్రభుత్వం సాధించిన ఘన విజయం.

వక్ఫ్ భూముల సర్వే ఇప్పటిదాకా వక్ఫ్ సర్వే కమిషనర్ నిర్వహించేవారు. ఇప్పుడు ఈ బాధ్యతలను సర్వే కమిషనర్‌కు బదులుగా రెవెన్యూ చట్టాలను అనుసరించి కలెక్టర్లు నిర్వహించాలని సవరణ బిల్లులో ప్రతిపాదించారు. అయితే ఫలానా ఆస్తి వక్ఫ్ లేక ప్రభుత్వ భూమా అనే సందిగ్ధత ఏర్పడినప్పుడు రెవెన్యూ శాఖకు చెందిన కలెక్టర్ పై పక్షపాత ఆరోపణలు వచ్చే అవకాశం ఉన్నందున, ఇటువంటి కేసులను కలెక్టర్ కంటే ఉన్నత హోదా గల డిజిగ్నేటెడ్ అధికారికి అప్పగిస్తే బాగుంటుందని మా పార్టీ సూచించగా, ఈ సూచనను జేపీసీ, కేంద్రం కూడా పరిగణలోకి తీసుకొని ఆ విధంగా మార్పు చేసింది. ఈ విధంగా నిష్పాక్షిక నిర్ధారణ జరిగేలా మా పార్టీ కృషి చేసింది.

ఇప్పటివరకు రిజిస్టరైన భూములన్నింటి వివరాలను ఈ కొత్త సవరణల చట్టం అమలులోకి వచ్చిన తరువాతి 6 నెలల లోపల సెంట్రల్ ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయాలనే కొత్త నిబంధనను బిల్లు తీసుకొని వచ్చింది. అయితే ఇంత తక్కువ సమయంలో కొన్ని కారణాలవల్ల నమోదు చేయడం వీలు కాకపోవచ్చని, సమయాన్ని పెంచాల్సిందిగా మా పార్టీ చేసిన సిఫారసు మేరకు జేపీసీ, కేంద్రం సానుకూలంగా స్పందించి తగిన కారణముంటే మరో 6 నెలలు వరకు గడువు పొడిగించడానికి వీలు కల్పించింది. వక్ఫ్ ట్రిబ్యునల్ సభ్యుల సంఖ్య ప్రస్తుతం 3 అయితే, మూడవ సభ్యుడిగా ఉండాల్సిన ముస్లిం లా, జురిస్‌డిక్షన్‌పై మంచి అవగాహన ఉన్న వ్యక్తిని తొలగిస్తూ ఇద్దరు సభ్యులు చాలు అని సవరణ బిల్లులో ప్రతిపాదించారు. అయితే ఇది మతపరమైన అంశాలకు చెందినదని అందువల్ల ఈ 3 వ సభ్యుడి అవసరం ఎంతైనా ఉందని మా పార్టీ గట్టిగా చెప్పటంతో జేపీసీ, కేంద్ర ప్రభుత్వం దీనికి సమ్మతించి సభ్యుల సంఖ్య 3ను యథాతథంగా ఉంచింది. ప్రతిపాదిత సవరణలపై మా పార్టీ లేవనెత్తిన అభ్యంతరాల వల్లే వక్ఫ్ సంరక్షణకు అనుకూలంగా పై మార్పులు కొత్త చట్టంలో పొందుపరచబడ్డాయి. దానివల్ల నష్ట నివారణ జరిగి ఎంతో మేలు కలిగిందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను.

***5. సవరణ బిల్లులో కొన్ని అనవసరమైనవని అన్నారు.. ఏమిటవి?***

**మంత్రి జవాబు:** కొన్ని ఉన్నాయి. ప్రధానమైనది ఏమిటంటే సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌లో కానీ, వక్ఫ్ బోర్డుల్లో కానీ, అధికారులను మినహాయించి, మిగతా సభ్యుల్లో కనీసం ఇద్దరు నాన్ – ముస్లిం సభ్యులు ఉండాలన్న నిబంధన. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు, మా పార్టీ పాలసీ అయిన “ఒక మతానికి సంబంధించిన మతపర విషయాలలో మరో మతం వారి జోక్యం తగదు” అనే పాలసీకి విరుద్ధం. దీనిపైన మేం వ్యక్తం చేసిన అభ్యంతరాలను ఎందుకో జేపీసీ పరిగణలోకి తీసుకోలేదు. బహుశా ఇతర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అభ్యంతరాలు లేకపోవచ్చు. ఏది ఏమైనా వక్ఫ్ నిర్వహణ ముస్లింల చేతుల్లోనే ఉండేటట్లు మా ముఖ్యమంత్రి చంద్రబాబు చూస్తారనే పూర్తి విశ్వాసం నాకుంది.

***6. సవరణ బిల్లులో కొన్ని మంచివి ఉన్నాయని అన్నారు.. ఏమిటవి?***

**మంత్రి జవాబు:** వక్ఫ్ వివరాలనన్నింటినీ కొత్త చట్టం అమలులోకి వచ్చిన తరువాత 6 నెలల లోపల కచ్చితంగా, సమగ్రంగా సెంట్రల్ ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని గడువు విధించారు. (సరైన కారణముంటే మరికొంత గడువు దొరుకుతుందనుకోండి). దీనివలన పారదర్శకత, ప్రజా సమాచారం, జవాబుదారీతనం పెరిగి వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో విశ్వాసం పెరుగుతుంది. ఆగాఖాన్ వక్ఫ్, బోహ్రా వక్ఫ్‌లు ఉన్న రాష్ట్రాల్లో వారికోసం ప్రత్యేక వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయడానికి, వక్ఫ్ బోర్డులో వారికీ ప్రాతినిధ్యం కల్పించడానికి ఈ సవరణలు దోహదం చేస్తాయి. వక్ఫ్ బోర్డులో ఉండాల్సిన ముస్లిం సభ్యులలో కనీసం ఒక ముస్లిం వెనుకబడిన వర్గాలకు చెందిన వాడై ఉండాలనే స్పష్టమైన నిబంధన బాగుంది. పాత చట్టంలో కూడా వెనుక బడిన వర్గాలకు చెందిన ముస్లింని తీసుకోవడానికి అవకాశం ఉన్నా, స్పష్టంగా పేర్కొనలేదు.

***7. వక్ఫ్ బోర్డుల్లో కనీసం ఇద్దరు మహిళా సభ్యులుండాలని నిబంధన ఉన్నందువల్ల మహిళలకు ప్రాతినిధ్యం ఏర్పడి మహిళా సంక్షేమానికి దోహదపడుతుందని అంటున్నారు. ఇది సమంజసమే కదా!***

**మంత్రి జవాబు:** ఇది కొత్తదేమీ కాదు. ఈ అంశం చట్టంలో ఇదివరకే ఉంది. ప్రస్తుత మన రాష్ట్ర వక్ఫ్ బోర్డులో కూడా ఇద్దరు మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఉండడం మంచిదే.

***8. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో మీ పార్టీ, మీ ప్రభుత్వం లేవనెత్తిన అభ్యంతరాల వల్ల వక్ఫ్ ఆస్తులకు ఎక్కువగా నష్టం జరగకుండా నివారించగలిగారు. ఇది గాక మైనార్టీల సంక్షేమానికి మీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ?***

**మంత్రి జవాబు:** టీడీపీ ఆవిర్భావం నుండి మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. 1985 లో స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్థాపించాం. 1996లో మైనారిటీ సంక్షేమశాఖ కమిషనరేట్‌ని ఏర్పాటుచేశాం. అదే సంవత్సరం ఉర్దూను రెండో అధికార భాషగా చేశాం. 1999లో వక్ఫ్ సర్వే కమిషనరేట్ ఏర్పాటుచేశాం. హజ్ కమిటీ ఆక్ట్ 2002 ననుసరించి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర హజ్ కమిటీని ఏర్పాటు చేశాం. అన్ని సదుపాయాలతో దేశంలోనే తలమానికంగా నిలిచిన హజ్ హౌస్‌ని హైదరాబాదులో నిర్మించాం. కడపలో కూడా హజ్‌హౌస్ నిర్మించాం. ఆంధ్రప్రదేశ్ నూర్ బాష/దూదేకుల కో ఆపరేటివ్ ఫెడరేషన్‌ని త్వరలో 100 కోట్ల కార్పస్ ఫండ్‌తో కార్పొరేషన్‌గా మార్చే ప్రక్రియ తుది దశలో ఉంది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి మైనారి టీల కోసం రూ. 5434.43 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించాం. మా పార్టీ, మా నాయకులు స్వర్గీయ ఎన్టీఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మతసామరస్యానికి, మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసి మైనారిటీలు ఎటువంటి శాంతి భద్రతల సమస్య లేకుండా సుఖ శాంతులతో జీవించడానికి మార్గం సుగమం చేసారు.

***9. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం మీ కార్యాచరణ ఏమిటి?***

**మంత్రి జవాబు:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి నేటి వరకు రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే. ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణలతో కూడిన కార్యాచరణ

- (మిగతా వివరాలు 5లో)



### టీటీడీ గోశాలపై ఆరోపణలు అర్థరహితం, నిరాధారం

- వెంకటేశ్వర స్వామి నల్లరాయి.. పీకేస్తే పోతుందని గతంలో కరుణాకర్‌రెడ్డి మాట్లాడలేదా
- తప్పుడు ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టాలన్నదే వైసీపీ కుట్ర
- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ధ్వజం

అమరావతి (చైతన్యరథం): తప్పుడు ప్రచారాలతో రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొట్టాలన్నదే వైసీపీ కుట్ర, అందులో భాగంగానే టీటీడీ గోశాలపైఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. టీటీడీ గోశాలపై భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు అర్థరహితం, నిరాధారం అని మంత్రి స్పష్టం చేశారు. ఎక్కడో వేరే ప్రాంతంలో చనిపోయిన గోవుల ఫోటో చూపించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీకి తప్పుడు ప్రచారం చేయడం కొత్త కాదు, గతంలో తిరుమల శ్రీవారి పింక్ డైమండ్‌పై తప్పుడు ప్రచారం చేశారు, అధికారంలో ఉన్న ఐదేళ్లు ఏం తేల్చలేకపోయారు. తాను నాస్తికుడినని చెప్పుకున్న భూమన కరుణాకర్ రెడ్డి తన కుమార్తె వివాహం క్రిస్టియన్ పద్ధతిలో జరిపించారు. ఇక ఆయనకు వెంకటేశ్వరస్వామి మీద ఏమి విశ్వాసం ఉన్నట్టు? వెంకటేశ్వర స్వామి నల్లరాయి.. పీకేస్తే పోతుందని గతంలో కరుణాకర్ రెడ్డి మాట్లాడలేదా? ఆయన ఇవాళ టీటీడీ గోశాలపై మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. టీటీడీ గోశాలలో ఆవులకు జియో టాగింగ్ చేయలేదనేది పచ్చి అబద్ధం. గోశాలలో 2,668 ఆవులకు జియో టాగింగ్ చేసి బర్త్ అండ్ డెత్ రిజిస్టర్ పగడ్బందీగా నిర్వహిస్తున్నాం. పాత గణంకాల ప్రకారం వృద్ధాప్యం, పలు అనారోగ్య సమస్యల వల్ల నెలకు 10 ఆవులు సహజంగానే చనిపోతాయి. సహజంగా మరణించిన మనుషులకే పోస్టుమార్టం చేయరు, ఇక సహజంగా మరణించిన ఆవులకు పోస్టుమార్టం ఎందుకు చేస్తారు? తప్పుడు ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టాల న్నదే వైసీపీ కుట్ర, ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పినా వైసీపీ తీరు మారలేదు. టీటీడీ పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. వైసీపీ నేతలు ఇకనైనా అసత్య ప్రచారం మానుకోవాలని మంత్రి డోలా హితవు పలికారు.

### కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుకు..

# జగన్‌రెడ్డి భారీ కుట్ర

- సాక్షిలో తప్పుడు రాతలతో విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం
- హరినాథ్ రెడ్డికోసం టీటీడీ ప్రతిష్టను దిగజార్చేందుకు కరుణాకర్ రెడ్డి పన్నాగం
- వంద గోవులు మరణించాయంటూ అసత్య ప్రచారం
- అన్యమతం అనుసరిస్తూ.. నాస్తికుడినని చెప్పుకునే కరుణాకర్ రెడ్డి టీటీడీపై అసత్య ప్రచారం
- జగన్ రెడ్డి కుట్రలను ప్రజలు నమ్మబోరు
- మీడియా సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి (చైతన్యరథం): కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందేందుకు జగన్ రెడ్డి ఆయన అనుచరులు కుట్రలు చేస్తున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో టీటీడీ ప్రతిష్టను పూర్తిగా దిగజార్చి నేడు సస్పెండ్ అయిన అధికారి కోసం గోశాలలో ఆవులు మృతి చెందాయంటూ కొత్త నాటకానికి తెరలేపుతూ కరుణాకర్ రెడ్డి అసత్యాలను ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మంత్రి కొల్లు మాట్లాడుతూ.. నాస్తికుడినని చెప్పుకున్న కరుణాకర్ రెడ్డి నేడు అవాస్తవమైన ఆరోపణలు చేసున్నాడంటే ఆయన ఉద్దేశం ఏంటో ప్రజలు గమనించాలన్నారు. కోట్లాది మంది భక్తుల మనోభవాలను దెబ్బతీసే విధంగా కరుణాకర్ రెడ్డి అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. గతంలో ఈ కరుణాకర్ రెడ్డి వెంకటేశ్వరస్వామి ఓ నల్లరాయి అని.. చెప్పులు విసిరితే ఏమవుతుందని మాట్లాడారు. ఇప్పుడు ఎక్కడో చనిపోయిన ఆవుల ఫోటోలు చూపించి 100 ఆవులు చనిపోయాయంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. 250 మందికి పైగా సిబ్బంది గోశాలను పర్యవేక్షిస్తూ... జీయో ట్యాగింగ్ లో గోవులను సంరక్షిస్తుంటే.. జీయోట్యాగింగ్ జరగడంలేదని చెప్పడం విడ్డూరంగా ఉంది. గత ప్రభుత్వం కంటే మెరుగైన సదుపాయాలతో ప్రతిరోజు బ్లీచింగ్ చల్లడంతోపాటు గోవులను శుభ్రమైన వాతావరణంలో ఉంచుతున్నారని మంత్రి రవీంద్ర తెలిపారు.

### టీటీడీ ఛైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి అంతులేని అవినీతి

ఇటువంటి అబద్ధాలు ప్రచారం చేస్తున్న కరుణాకర్ రెడ్డి టీటీడీ ఛైర్మన్ గా పనిచేసినప్పుడు ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, స్వామివారి డాలర్ల మాయం వాస్తవం కాదా? తిరుమల ఖజానాను దారిమళ్లించి ఖజానాను కొల్లగొట్టింది వాస్తవం కాదా? కోవిడ్ సమయంలో స్వామి వారి లడ్డూ ప్రసాదాలను దారి మళ్లించింది వాస్తవం కాదా? కరుణాకర్ రెడ్డి తన కుమార్తె వివాహాన్ని క్రైస్తవ పద్ధతుల్లో చేసింది వాస్తవం కాదా? ఇలాంటి కరుణాకర్ రెడ్డి తిరుమల దేవస్థానం గురించి.. హిందూ మత ఆచారాల గురించి మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉంది. తిరుమల కొండపై అన్యమత ప్రచారానికి తెరలేపి.. తిరుమల బస్ టికెట్లపై అన్యమత గుర్తులు ముద్రించి ప్రచారం చేయించింది మీరు కాదా? ఏడుకొండలు అవసరంలేదని.. ఐదు కొండలు చాలని తిరుమల ప్రతిష్టను దిగజార్చేందుకు కుట్ర చేసింది మీరు కాదా? తిరుపతిలో ఇటీవల జరిగిన తొక్కిసలాటలో గోశాల అధికారి హరినాథ్ రెడ్డిని సస్పెండ్ చేస్తే.. అతని కోసం కరుణాకర్ రెడ్డి ఈ తప్పుడు ప్రచారాలు చేయడం సిగ్గుచేటు అని మంత్రి రవీంద్ర మండిపడ్డారు.

### టీటీడీ పవిత్రతకు కృషి చేసింది టీడీపీనే

గతంలో పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని నాడు వైసీపీ నేతలు అవాస్తవ ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చాక అసలు పింక్ డైమండ్ అనేదే లేదని చెప్పారు. పోటులో అనధికార తవ్వకాలు జరిపి నేలమాళిగలో నిధులు చంద్రబాబు తీసుకెళ్లారని తప్పుడు ప్రచారాలు చేశారు. మళ్లీ మీవాళ్లే అక్కడేం లేదు.. అవేం జరగలేదని చెప్పారు. తిరుమల పవిత్రత, ప్రతిష్ట కోసం కృషి చేసిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది తెలుగుదేశం పార్టీనే. నాడు ఎన్టీఆర్ మొట్టమొదటి సారి అన్నదాన ట్రస్ట్‌ను ప్రారంభించారు. అక్కడ ఏవైనా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయంటే ఆనాడు ఎన్టీఆర్ కృషి వలనే. గత ఐదేళ్లు హిందుత్వపై దాడి జరిగితే జగన్ రెడ్డి ఏనాడు నోరుమెదపలేదు. అంతర్వేది రథం తగలబెట్టినా పట్టించుకోలేదు. రామతీర్థంలో రాములవారి విగ్రహం తలను ఖండిస్తే పట్టించుకోలేదు. విజయవాడ అమ్మవారి గుడిలో వెండి సింహాలు దొంగిలిస్తే చర్యలు తీసుకోలేదు. నేడు తప్పుడు ప్రచారాలతో కులాలు, ప్రాంతాలు, మతాలు మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్ర చేస్తున్నారు. గత ఐదేళ్ల పాలనలో నెయ్యి కల్తీకి పాల్పడి టీటీడీ ప్రసాదాన్ని కల్తీ చేశారు. ప్రసాద పవిత్రతను దెబ్బతీశారు. ఇవాళ అవి అన్నీ సక్రమంగా జరుగుతుంటే ఓర్వలేకపోతున్నారని మంత్రి రవీంద్ర దుయ్యబట్టారు.

### విద్వేషాలు రెచ్చగొట్టే పన్నాగం

భక్తులకు సక్రమంగా సౌకర్యాలు కల్పిస్తూ.. వారు ఆనందంగా ఉండేలా చూస్తుంటే.. వైసీపీ మూకలు టీటీడీని అల్లరిపాలు చేసేందుకు కుట్ర చేస్తున్నారు. ఓ పాస్టర్ యాక్సిడెంట్‌లో చనిపోతే ... మత విద్వేషాలను రెచ్చగొట్టి ఓ మతానికి అంటగట్టాలని చూశారు. దాంతో రాజకీయ లబ్ధి పొందాలని పన్నాగం పన్నారు. దీనిపై పాస్టర్ కుటుంబ సభ్యులే బయటకు వచ్చి పోలీసులు, ప్రభుత్వంపై నమ్మకం ఉందని చెబితే సైలెంట్ అయ్యారు. రాష్ట్రంలో ముస్లింలను రెచ్చగొట్టాలని చూశారు... పార్లమెంట్‌లో అనుకూల ఓటింగ్ వేసి బయటకు వచ్చి తప్పుడు ప్రచారం చేశారు. ఉద్దేశపూర్వకంగా రాష్ట్రంలో మతాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందేందుకు జన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని మంత్రి రవీంద్ర విమర్శించారు.

### వైసీపీ కుట్రలు ప్రజలు గ్రహించాలి

కుటుంబ తగాదాలతో వ్యక్తి చనిపోతే అక్కడికి వెళ్లి జగన్ రెడ్డి రాజకీయం చేయాలని చూశాడు.. వైసీపీ మాజీ మంత్రి ఒకరు గుంటూరుకు ఆ వైపు ఉన్నవారి తలలు తీస్తామంటూ మాట్లాడుతున్నాడు. చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాలా నిలబెట్టడానికి ప్రయత్నిస్తుంటే.. వైసీపీ నేతలు దుష్ప్రచారాలతో రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నారు.

ఈ అసత్య ప్రచారాలపై పోలీసులు చర్యలు తీసుకోవాలి. ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. కులాల మధ్య, ప్రాంతాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టే వైసీపీ పన్నాగాలను ప్రజలు పసిగట్టాలి. సాక్షి, సోషల్ మీడియాలో తప్పుడు రాతలు రాస్తూ.. ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్న జగన్ రెడ్డి ఆయన సాక్షిపై ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# వక్ఫ్ నిర్వహణ ముస్లింల చేతుల్లోనే ఉంటుంది

(4వ పేజీ తరువాయి)

అమలు చేయడంతోనే ఇది సాధ్యమైంది. వక్ఫ్ రాబడి పెంచడం కోసం, వక్ఫ్ భూములను రక్షించడం కోసం వక్ఫ్ భూములను లీజుకివ్వడమేకాకుండా ఎన్నో షాపింగ్ కాంప్లెక్సులు, ముసాఫిర్‌ఖానాలు/ షాదీఖానాలు నియోజకవర్గ స్థాయిలోనే కాకుండా మండల స్థాయిలో, ప్రధాన పంచాయతీల స్థాయిలో కూడా వేల కోట్లు వెచ్చించి నిర్మించాం. కర్నూలు,కడప, అనంతపురం, హిందూపురం, నరసరావుపేట, అమలాపురం, కావలి, జగ్గయ్యపేట, గుంటూరు, మదనపల్లిలో భారీ షాపింగ్ కాంప్లెక్స్‌లు మీరు చూడవచ్చు. అలాగే 16 కోట్ల రూపాయలతో మూసఫిర్‌ఖానాను విజయవాడలో నిర్మించాం. లెక్కలేనన్ని మసీదులు నిర్మించాం. ఎన్నో ఈద్గాలు, దర్గాలు, ఖబరస్తాన్లు అభివృద్ధిపరిచాం. అవసరమైన చోట వాటికి ప్రభుత్వ భూములు కేటాయించాం. వక్ఫ్ 2వ సర్వే చేపట్టి మొదటి సర్వే తరువాత ఆవిర్భవించిన కొత్త వక్ఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, ఆస్తులను చట్టం మేరకు వక్ఫ్‌గా ప్రకటించి అదనంగా 1696.03 ఎకరాల వక్ఫ్ ఆస్తులను పెంపొందించాం. వక్ఫ్ బోర్డుకు గ్రాంట్ల రూపంలో వేల కోట్ల రూపాయల ఇచ్చాం. ఈ విధంగా వక్ఫ్‌ను అభివృద్ధిపరచడమే కాదు పెంపొందించడం కూడా జరిగింది. పేద మైనారిటీల ఆర్థిక స్వావలంబన కోసం వేలాది కోట్ల సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేశాం. నైపుణ్యాభివృద్ధి శిక్షణలు వేలకొద్దీ నిర్వహించాం. మైనారిటీల విద్యాభివృద్ధికి మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు చేశాం. స్కాలర్షిపులు ఇస్తున్నాం, ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తున్నాం. విదేశీ విద్యా పథకం ద్వారా వేలాది మంది విద్యార్థులు విదేశాల్లో డిగ్రీ/పీజీ కోర్సులు చదివేందుకు అవకాశం కల్పించాం. ఐఏఎస్, ఐపీఎస్ లాంటి పోస్టుల కోసం నిర్వహించే ప్రఖ్యాత సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్‌కి పోటీ పడేందుకు వేలాదిమంది పేద అభ్యర్థులకు బెస్ట్ కోచింగ్ ఇన్‌స్టిట్యూషన్లలో శిక్షణ ఇప్పించాం. వేలాది ముస్లిమ్ అవివాహిత యువతుల వివాహాలకు దుల్హన్ పథకం కింద ఆర్థిక సహాయం చేశాం. ఆదాయం లేని మసీదుల ఇమాం, మౌజన్లకు నెలవారీ గౌరవ వేతనాలిచ్చే పథకాన్ని కూడా మేమే ప్రవేశ పెట్టాం. అర్హులైన ఇమామ్లను ఖాజీలుగా కూడా నియమిస్తున్నాం. అదే విధంగా క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధికి పాటుపడ్డాం. గుంటూరులో క్రిస్టియన్ భవనం కోసం రూ.16 కోట్లు మంజూరు చేసి రూ.10 కోట్లు విడుదల చేశాం. గత మా ప్రభుత్వ పథకాలన్నీ పునః ప్రారంభిస్తాం. ఎన్‌టిఆర్, చంద్రబాబు నాయుడుల నేతృత్వంలో మైనారిటీలకోసం రాష్ట్రంలో చేసినంత అభివృద్ధి ఈ దేశంలో వేరే ఏ నాయకుడు చేయలేదని నేను ఘంటాపథంగా చెబుతున్నాను.

***10. కూటమి ప్రభుత్వం పై వైసీపీ చేస్తున్న విమర్శలు మాటేమిటి..?***

**మంత్రి జవాబు:** గత ఐదేళ్లలో ఐదు పైసలు కూడా మైనారిటీల అభివృద్ధికి విదల్చని వైసీపీ ప్రభుత్వం అసత్యపు మాటలతో మా మీద అక్కసు వెళ్లగక్కడం విడ్డూరంగా ఉంది. మేమేమి చేసామో ప్రజలకు బాగా తెలుసు. వైసీపీ అరాచక పాలనపై విరక్తితో రాష్ట్ర ప్రజలంతా గత ఏడాదిలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారు. అధికారంలోకి వచ్చిన నాటినుండి రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలంతా అభినందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక, కళ్ళున్న కబోధుల్లా వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయి. వైసీపీ రక్తంలోనే రెండు నాలుకల ధోరణి ఉంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో చేసిన అరాచకం ఇంకా చాలదన్నట్లు, మళ్లీ అధికారంలోకి వస్తామని వైసీపీ నేతల పగటి కలల ప్రగల్భాలు చూసి జనం కూడా నవ్వుకుంటున్నారు. వక్ఫ్ ఆస్తులు ముమ్మాటికీ ముస్లింల చేతుల్లోనే ఉంటాయి. ముస్లిం సమాజం ఈ విషయంలో ఎలాంటి అపోహలకు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. మైనారిటీల సంక్షేమానికి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఏ నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారో.. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రజల ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది.

# ఇంటర్‌లో 'ఎంజేపీ' ప్రభంజనం



- సెకండ్ ఇయర్ లో 98 శాతం, ఫస్ట్ ఇయర్‌లో 92.40 శాతం ఉత్తీర్ణత
- మొత్తమ్మీద 2 కళాశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్ ఇయర్‌లో 7 కళాశాల్లో, ఫస్ట్ ఇయర్‌లో 2 కళాశాల్లో నూరు శాతం
- రాష్ట్ర స్థాయి సగటు కంటే ఎంజేపీ ఫలితాలే అత్యుత్తమం
- ఫలితాలపై మంత్రి సవిత హర్షం
- అధ్యాపకులకు, విద్యార్థులకు మంత్రి అభినందనలు

అమరావతి (చైతన్యరథం): ఇంటర్ మీడియట్ ఫలితాల్లో మహత్మా జ్యోతిరావు పూలే (ఎంజేపీ) బీసీ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సెకండ్ ఇయర్‌లో 98 శాతం, ఫస్ట్ ఇయర్ లో 92.40 శాతం మేర ఫలితాలు సాధించారు. రాష్ట్రంలో మిగిలిన ప్రభుత్వ జూనియర్, ఇతర రెసిడెన్షియల్ కళాశాలల కంటే ఎంజేపీ విద్యార్థులు మెరుగైన ఫలితాలతో ముందంజలో నిలిచారు. రాష్ట్ర ఫలితాల కంటే ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించడం విశేషం. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఏపీ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను ఒకేసారి విడుదల చేసిన చేసిన విషయం విధితమే. ఈ ఫలితాల్లో ఎంజేపీ బీసీ కళాశాలలు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యుత్తమ రిజల్ట్స్ సాధించాయి. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 18 ఎంజేపీ కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు 1,608 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 1,578 మంది ఉత్తీర్ణులయ్యారు. 30 మంది మాత్రమే ఫెయిలయ్యారు. ఇంటర్ సెకండియర్‌లో ఉత్తీర్ణత శాతం 98 శాతంగా నమోదయ్యింది. సెకండ్ ఇయర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకుగాను బి. దివాకర్ అనే విద్యార్థి 984 మార్కులు, బైపీసీలో కె.కవితాబాయి 982 మార్కులు సాధించారు. మొదటి సంవత్సర పరీక్షలకు 1,925 మంది హాజరుకాగా, వారిలో 1,779 మంది ఉత్తీర్ణులయ్యారు. 146 మంది ఫెయిల్ కాగా, మొదటి సంవత్సర పరీక్షల్లో 92.40 శాతం మేర ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470 మార్కులకు గానూ ఎం.మనోజ్ కు 463 మార్కులు రాగా, బైపీపీలో 440 మార్కులకు జి.మేఘన, జి.దస్తగిరి, సీహెచ్ రాణి 435 మార్కులు సాధించారు.

### 2 కళాశాలల్లో 100 శాతం ఫలితాలు

ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి రెండు ఎంజేపీ బీసీ జూనియర్ కళాశాలు వంద శాతం ఫలితాలు రాబట్టాయి. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) ఎంజేపీ కళాశాలలకు చెందిన విద్యార్థులంతా ఫస్ట్, సెకండ్ ఇంటర్‌లో వంద శాతం మేర ఉత్తీర్ణులయ్యారు.

### ఇంటర్ ద్వితీయలో 7 కళాశాలలో వంద శాతం రిజల్ట్

ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 18 కళాశాలలకు గాను 7 కళాశాలల్లో వంద శాతం మేర ఫలితాలు వచ్చాయి. ఇంటర్ సెకండియర్ పరీక్షలకు హాజరైన కోట(బాలురు), గుడిబండ(బాలికలు), బేతమచర్ల(బాలురు), నెరవాడ(బాలికలు), సోడం(బాలురు), దొరవారిసత్రం(బాలురు), నెల్లిమర్ల(బాలికలు)కు చెందిన ఎంజేపీ జూనియర్ కళాశాలల విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారు.

### ఫస్ట్ ఇంటర్ లో 2 కళాశాలల్లో వంద శాతం

ఫస్ట్ ఇంటర్‌లో రెండు ఎంజేపీ కళాశాల విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు హాజరైన శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారు.

### రాష్ట్ర సగటు ఫలితాలు కంటే అత్యుత్తమం

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే... ఫస్ట్ ఇంటర్‌లో 70 శాతం ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాలు 92.40 శాతం మేర ఫలితాలు సాధించాయి. ఇంటర్ సెకండియర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 83 శాతం మేర ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాల విద్యార్థులు 98 శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం.

### ఎంజేపీ బీసీ విద్యార్థుల సత్తా...

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, ఏపీఆర్జేసీ, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫలితాలు పరిశీలిస్తే...ఎంజేపీ బీసీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. సెకండ్ ఇంటర్‌లో ఎంజేపీ బీసీ కళాశాలలు 98 శాతం మేర ఫలితాలతో అగ్రస్థానంలో నిలిచాయి. ఏపీఆర్జేసీ 96 శాతం, సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ కళాశాలు 94 శాతంతో రెండు మూడు స్థానాల్లో నిలిచాయి. ఏపీ ట్రైబల్ ఫెల్ఫేర్ రెసిడెన్షియల్ 91 శాతం, కేజీబీవీలు 84 శాతం, మోడల్ స్కూళ్లు 82 శాతం, ప్రభుత్వ కళాశాలలు 69 శాతంతో తరువాత స్థానాల్లో నిలిచాయి.

### మంత్రి సవిత అభినందనలు

ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ బీసీ కళాశాలు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా ఎంజేపీ బీసీ కళాశాలు ఫలితాలు సాధించాయన్నారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) ఎంజేపీ కళాశాలు వంద శాతం ఫలితాలు సాధించాయన్నారు. ఇంటర్ సెకండియర్‌లో 7 కళాశాలలు, ఫస్ట్ ఇయర్ లో 2 కళాశాలల విద్యార్థులు వంద శాతం మేర ఉత్తీర్ణత సాధించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థుల విద్యకు ఎంతో ప్రాధాన్యమిస్తోందని, సీఎం చంద్రబాబు ఆశయాలు నెరవేర్చేలా ఇంటర్ లో ఫలితాలు రాబట్టినందుకు ఆమె ఆనందం వ్యక్తంచేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో విశేష కృషి చేసిన ఎంజేపీ బీసీ అధ్యాపకులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి, విద్యార్థులకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు.

# లారీలు దొంగిలించి హైదరాబాద్ తరలించారు

- గ్రీవెన్స్‌లో బాధితుడి ఫిర్యాదు
- భూ సమస్యలపై పలువురి అర్జీలు
- టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలి వచ్చిన ప్రజలు
- అర్జీలు స్వీకరించిన నేతలు పిల్లి మాణిక్యరావు, గోనుగుంట్ల కోటేశ్వరరావు





అమరావతి (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా పలు సమస్యలపై బాధితులు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చారు. శనివారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకార కార్యక్రమంలో ప్రజల నుండి లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అర్జీలు స్వీకరించి, సంబంధిత అధికార్లతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం శ్రామికనగర్‌కు చెందిన వల్లెపు కనకయ్య విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీకి చెందిన రాజోలి మణికంఠారెడ్డి అనే వ్యక్తి తన రెండు లారీలను దొంగిలించి హైదరాబాద్‌కు తరలించాడని.. అతనిపై చర్యలు తీసుకొని లారీలను రప్పించాలని విజ్ఞప్తి చేశాడు.

పశ్చిమ గోదావరి జిల్లా కాళ్లమండలానికి చెందిన విజయలక్ష్మి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తనకు ఉన్న ఆరు సెంట్ల స్థలంలో ఒక సెంటును కోరుకొండ నాగు, మరో సెంటును కొల్లి మురళీకృష్ణలు ఆక్రమించుకొని తనపై దాడి చేశారని.. వారి నుండి తన స్థలాన్ని విడిపించి న్యాయం చేయాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం వెల్లంకి గ్రామానికి చెందిన కుర్రా కోటి రామయ్య అర్జీ ఇచ్చి.. భూ విషయంలో కుర్రా సంగమేశ్వరరావు, తలసాని మణికంఠ, చింతల కృష్ణారావులు తమను చంపుతామని బెదిరిస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకొని తమకు ప్రాణ రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



కృష్ణా జిల్లా పెనమలూరు మండలానికి చెందిన అన్నపురెడ్డి వెంకటయ్య అర్జీ ఇచ్చి.. తమకు గుంటూరు జిల్లా చినకాకాని పరిధిలో పొలం ఉందని.. దానికి ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జిరాళ్ల గ్రామానికి చెందిన చౌట మంగమ్మ అర్జీ ఇచ్చి.. గత వైసీపీ ప్రభుత్వంలో కరోనా పేరుతో తన భర్తపై రాజకీయ కక్షతో కావాలని దాడి చేసిన వైసీపీ సర్పంచ్, వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలని అప్పటి నుండి పోలీసుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు.

గుంటూరుకు చెందిన ద్రౌపది అర్జీ ఇచ్చి.. పట్టపగలే గొలుసు దొంగతనం జరిగి అది సీసీ కెమెరాలో రికార్డ్ అయినా.. పోయిన బంగారాన్ని నేటికి పోలీసులు రికవరీ చేయలేదని, దయ చేసి త్వరగా దొంగను పట్టుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన అనమాల రత్తయ్య అర్జీ ఇచ్చి.. తమ వీధిలో నెలకొన్న డ్రైన్ సమస్యను పరిష్కరించాలని.. అలాగే వర్షపు నీరు, మురుగు నీరు వెళ్లకుండా రోడ్లపై అడ్డంగా కట్టిన కట్టలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

# ఇంటర్ ఫలితాల్లో 94.7 శాతం ఉత్తీర్ణత

- గురుకుల విద్యార్థులకు మంత్రి డోలా అభినందనలు



కొండపి (చైతన్యరథం): ఇంటర్ ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించిన రాష్ట్రంలోని గురుకుల విద్యార్థులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాలా వీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు. శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థులు 94.7 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ.. ఈ ఉత్తీర్ణత సాధనలో భాగస్వాములైన గురుకుల సంస్థ ఉన్నతాధికారులకు, ఉపాధ్యాయులకు సిబ్బందికి అభినందనలు తెలిపారు. గతం కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయని, ఇలాంటి విజయాలను కొనసాగిస్తూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక గురుకులాలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీసీలో 986 మార్కులు సాధించిన నెల్లూరు జిల్లా కోడూరు గురుకుల పాఠశాల విద్యార్థిని వి. ప్రియాంక, బైపీసీలో 986 మార్కులు సాధించిన కృష్ణాజిల్లా ఈడుపుగల్లు గురుకుల విద్యార్థిని ఎన్. ఇందు, నెల్లూరు జిల్లా గూడూరు గురుకుల విద్యార్థిని డి.భావన ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

చైతన్యరథం

# 'వనజీవి' రామయ్య స్ఫూర్తిని కొనసాగిస్తాం

**- ఉప ముఖ్యమంత్రి పవన్**



అమరావతి (చైతన్యరథం): పర్యావరణ పరిరక్షణ కోసం ఆరు దశాబ్దాలుగా అలుపెరుగని కృషి చేసి, సుమారు కోటి మొక్కలు నాటిన పద్మశ్రీ 'వనజీవి' రామయ్య మృతిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కన్నుమూశారని తెలిసి చింతించానన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. వృక్షో రక్షతి రక్షితః అనే పెద్దల మాటలోని వాస్తవాన్ని ప్రజలకు తెలియచేసేందుకు రామయ్య పడ్డ తపన సమాజానికి ఎంతో మేలు చేస్తోంది. తొలకరి చినుకులు పడగానే మొక్కలు నాటుతూ, విత్తనాలు జల్లుతూ పచ్చదనం పెంచడానికి రామయ్య, ఆయన సతీమణి చేసిన వన యజ్ఞం ఎన్నో తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిస్తోంది. రామయ్యకి ఓ సందర్భంలో ప్రమాదం చోటు చేసుకొంటే ఆసుపత్రిలో ఉండగా పరామర్శించాను. అప్పుడు కూడా పర్యావరణ పరిరక్షణ గురించే మాట్లాడారు. రామయ్య స్ఫూర్తిని కొనసాగిస్తూ, పచ్చదనం పెంపునకు కృషి చేయడంతోపాటు... పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తామని చెబుతూ.. 'వనజీవి' రామయ్య కుటుంబ సభ్యులకు ఒక ప్రకటనలో పవన్ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

# మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలి

**- టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి నారాయణ**




అమరావతి: డ్రైయిన్లు పూడిక తీత పనులు వెంటనే ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ ఆదేశించారు. తాను కూడా మున్సిపాలిటీల్లో ఉదయమే ఆకస్మిక తనిఖీలు చేస్తానని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో శనివారం పురపాలకశాఖ మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, రీజినల్ డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్లు ఉదయం 6 గంటల నుంచే కచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటన చేయాలని ఆదేశించారు. పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి నారాయణ అన్నారు. మెరుగైన పారిశుధ్యం కోసం అవసరమైన స్వీపింగ్ మెషీన్లు,ఇతర యంత్రాలను కొత్తగా కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఆరోగ్య కారణాలతో క్షేత్ర స్థాయి పర్యటన చేయలేని అధికారులకు డైరెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు అప్పగిస్తామని చెప్పారు. మున్సిపల్ శాఖ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేయాల్సిన బాధ్యత ఉందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# టీటీడీపై వైసీపీ విష ప్రచారం

**- కోట్లాదిమంది మనోభావాలు దెబ్బతీసేలా కుట్ర**

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి (చైతన్యరథం): ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా టీటీడీపై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మత విద్వేషాలు రెచ్చగొట్టే దురుద్దేశంతో కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని విమర్శించారు. కోటి మంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. టీటీడీ గోశాలలో వందలాది ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమని రమేష్ స్పష్టం చేశారు. గో సంరక్షణ శాఖపై తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు గోవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై క్రమం తప్పకుండా సమీక్షిస్తుందని తెలిపారు. సహజ మరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదన్నారు. కోవిడ్ సమయంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి ప్రసాదాలను కూడా దారి మళ్ళించి అపచారాలకు పాల్పడిన చరిత్ర కరుణాకర్ రెడ్డి ది కాదా రమేష్ ప్రశ్నించారు. కరుణాకర్ రెడ్డి అవినీతి, అక్రమాలతో టీటీడీ ఖజానాను దారి మళ్ళించి కోట్లాది రూపాయల కమీషన్లు కొట్టేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న విష ప్రచారాలను మానుకోవాలని పాతర్ల రమేష్ హెచ్చరించారు.

# వేసవి పూర్తయ్యే నాటికి పంట కాలువల పనులు పూర్తి

**- ఇసుక దోపిడీ కోసమే గత పాలకులు గుండ్లకమ్మ గేట్లు విరగొట్టారు**

**- కూటమి అధికారంలోకి వచ్చాక 3 టీఎంసీల నీటి నిలువ**

**- రిజర్వాయర్‌లో 20 లక్షల చేప పిల్లలతో ఎందరికో జీవనాధారం**

**- సాగునీటి సంఘాల సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అద్దంకి (చైతన్యరథం): వేసవి కాలం పూర్తయి, వ్యవసాయ సీజన్ వచ్చే నాటికి పంట కాలువలకు పూడికతీతలు, మరమత్తుల పనులు పూర్తి అయ్యేలా చూసి రైతులకు సాగునీరు అందుబాటులోకి తేవాలని సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దిశా నిర్దేశం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం, బల్లికురవ మండలం., నక్కబొక్కలపాడు గ్రామంలో శనివారం జరిగిన శ్రీఈర్ల గంగమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులతో మంత్రి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సేద్యం ప్రారంభించే సమయానికి అన్నదాతకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా పంట కాలువలను అందుబాటులోకి తీసుకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సాగునీటి సంఘాల సభ్యులకు స్పష్టం చేశారు. గుండ్లకమ్మ చుట్టు పక్కల గ్రామాల ప్రజలతో పాటు రైతాంగాన్నీ కాపాడుకుంటామని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక దోపిడీ కోసమే గుండ్లకమ్మ గేట్లను విరగొట్టారని విమర్శించారు. ప్రజలు, రైతుల బాధలు పట్టించుకోని వైసీపీ నేతలు... గుండ్లకమ్మలో నీరు లేకుండా చేసి కోట్లాది రూపాయిల విలువైన ఇసుకను దోపిడీ చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత గుండ్లకమ్మ మరమత్తుల కోసం నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. రైతులు, ప్రజల మేలు కోరే కూటమి ప్రభుత్వం గుండ్లకమ్మ ప్రాజెక్ట్ మరమత్తులు పూర్తి చేసి యుద్ధ ప్రాతిపదికన గేట్లు పెట్టించిందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. అదే విధంగా మూడు టీఎంసీల నీటిని నిలువ చేయడంతో పాటు 20 లక్షల చేప పిల్లలనూ గుండ్లకమ్మలో వదిలామని వివరించారు. దీని ద్వారా జలాశయం మీద ఆధారపడి జీవించే వారికి జీవనోపాధి కల్పిస్తున్నామని వెల్లడించారు. అదే విధంగా కాలువల మరమత్తులు, పూడికతీత పనులు పూర్తయ్యే వరకు నీటి సంఘాల సభ్యులు అప్రమత్తంగా ఉండి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు. సంఘాల సభ్యులతో సమావేశం అయిన తరువాత జె.పంగులూరు మండలం కశ్యాపురంలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి జయ ఆగ్రో ఏజెన్సీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువరు కూటమి నేతలు, సాగునీటి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి చిత్తశుద్ధితో సీఎం చంద్రబాబు కృషి

**- ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.340 కోట్ల స్వయం ఉపాధి రుణాలు**

**- పీ - 4 తోనే రాష్ట్రంలో పేదరిక నిర్మూలన సాధ్యం**

**- చంద్రబాబు నాయుడు మానస పుత్రిక డ్వాక్రా**

**- ఆర్వో ప్లాంట్లను ప్రారంభ కార్యక్రమంలో మంత్రి డోలా**



సింగరాయకొండ (చైతన్యరథం): ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని, పీ 4 తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం సాయంత్రం ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకల ఎస్సీ కాలనీలో రూ. 12 లక్షల విలువైన రెండు ఆర్వో ప్లాంట్లను ఏపీ మ్యారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి డోలా మాట్లాడుతూ....ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడింది టీడీపీనే అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లోనే ఎస్సీ కాలనీల్లో పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్లు నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.341 కోట్లతో రాష్ట్రంలో 20,692 మందికి రుణాలు ఇవ్వబోతున్నాం. వైసీపీ పాలనలో ఎస్సీ కార్పొరేషన్‌ని జగన్ నిర్వీర్యం చేశారు. 5 ఏళ్ల పాలనలో కనీసం ఒక్కరికి కూడా ఒక లక్ష రూపాయల రుణం ఇచ్చిన పాపాన పోలేదు. ఎస్సీ విద్యార్థుల కోసం నాడు చంద్రబాబు నాయుడు అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని తీసుకొస్తే జగన్ దాని రద్దుచేసి ఎస్సీ విద్యార్థులకు ద్రోహం చేశారు. జగన్ రద్దు చేసిన అంబేద్కర్ విదేశీ విద్యను మళ్లీ పునప్రారంభిస్తాం. చర్మకారులు, డప్పు కళాకారులకు పింఛన్లు ఇచ్చిన ఘనత టిడిపిదే. డ్వాక్రా మహిళల సాధికారతకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. డ్వాక్రా చంద్రబాబు నాయుడు మానస పుత్రిక. పీ - 4 తోనే రాష్ట్రంలో పేదరిక నిర్మూలన సాధ్యం. పేదలను అభివృద్ధి చేసేందుకు ధనవంతులు కూడా సహకరించాలని మంత్రి డోలా కోరారు.

## ప్రజలు గట్టిగా బుద్ధిచెప్పినా..

# ఫేక్ ప్రచారాలు మానని వైసీపీ

**- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై అడ్డగోలు అబద్ధాలు**

**- వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ధ్వజం**

**- కూటమి ప్రభుత్వంలో గత ప్రభుత్వ బకాయిలు రూ.1,388 కోట్లు విడుదల**

**- త్వరలో మరో రూ.400 కోట్లు విడుదల**



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తోందని విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ స్పష్టం చేశారు. ఐదేళ్లపాటు అబద్ధాలు, మోసాలతో పాలన సాగించిన జగన్ రెడ్డి ప్రభుత్వం ఇంకా అదే దారిలో పయనిస్తూ... విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. ప్రతిపక్ష హెూదా లేకుండా వైసీపీని చిత్తుచిత్తుగా ప్రజలు ఓడగొట్టినా వైసీపీ నేతల బుద్ధి ఇంకా మారలేదన్నారు. గత ప్రభుత్వం రూ.4271 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కుప్ప పెట్టి పోయింది. ఆ బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకొని ఇప్పటివరకు జనవరిలో రూ.788 కోట్లు, మార్చిలో రూ.600 కోట్లు, మొత్తంగా రూ.1,388 కోట్లు విడుదల చేసింది. త్వరలోనే మరో రూ.400 కోట్ల విడుదలకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గత ప్రభుత్వ బకాయిలు మేమెందుకు చెల్లించాలి అనే మూర్ఖపు వైఖరితో విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నది. ప్రభుత్వం మారినా.. అభివృద్ధి, సంక్షేమాలు కొనసాగించే ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిర్వీర్యం చేస్తూ టీడీపీ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి, సంక్షేమాలకు నిలిపివేసింది, మరికొన్నిటిని ధ్వంసం చేసింది. కానీ ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వం, విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సంస్కరణల దిశగా అడుగులు వేసింది. నిలిచిపోయిన సర్టిఫికెట్ల సమస్యను పరిష్కరిస్తూ, 10 లక్షలమందికి పైగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకుంది. నేను ఉన్నా - నేను విన్నా.. అనే డబ్బా మాటలు మాకు చేత కాదు, మాది చేతలతో నిరూపించే పాలన. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న విద్యారంగాన్ని పటిష్ఠంగా తీర్చిదిద్దడంలో కూటమి ప్రభుత్వం కీలకంగా తీసుకుంటున్న చర్యలకు తాజా ఇంటర్ ఫలితాలే నిదర్శనమని ఒక ప్రకటనలో ప్రణవ్ గోపాల్ స్పష్టం చేశారు.

# టీటీడీ గోమరణాలపై వైసీపీ అసత్య ప్రచారం : మంత్రి సంధ్యారాణి

**●మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్న వైసీపీ**

**●టీటీడీపై తప్పుడు ప్రచారం చేయడం మహా నేరం... నెయ్యి, ప్రసాదం కల్తీ వైసీపీ పనే**



విజయనగరం (చైతన్యరథం): టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయాయని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి అని గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్న వైసీపీకి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. గోశాలలో వంద గోవులు చనిపోయాయని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ప్రచారంలో వాస్తవం లేదన్నారు. మత విద్వేషాలను సృష్టించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవతలతో సమానంగా కొలిచే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోశాలలో ఆవుల సంరక్షణను 260 మంది ఉద్యోగులు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. గత వైసీపీ హయాంతో పోల్చుకుంటే ప్రస్తుతం అక్కడ అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. తాను నాస్తికుడని ప్రకటించుకున్న భూమన కరుణాకర్‌రెడ్డి టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు తిరుమలలో అనేక అవినీతి, అక్రమాలు, దోపిడీలు జరిగాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో ఐదేళ్ల హైందవ ధర్మాన్ని భ్రష్టుపట్టించారని ఆక్షేపించారు. గత ప్రభుత్వంలో ఆలయాలపై దాడులు జరగడమే కాకుండా, రథాలను దగ్ధం చేశారని చెప్పారు. భక్తులకు నాసిరకం ప్రసాదాలను పంపిణీ చేశారని విమర్శించారు. "అదో నల్ల రాయి దాని మీదుకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ "గతంలో వెంకటేశ్వరునిపై అనేక విమర్శలు చేసిన వైసీపీ నాయకులు... గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం. గోసంరక్షణ శాలపై తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు గోవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై క్రమం తప్పకుండా సమీక్ష జరుగుతుందని గుమ్మడి సంధ్యారాణి తెలిపారు.

# విద్యుత్ తీగలు తగిలి ముగ్గురు కూలీలు దుర్మరణం



కాపవరం (చైతన్యరథం): హైడ్రాలిక్ ట్రావెల్‌కి 11 కేవీ విద్యుత్ తీగలు తగిలి ముగ్గురు కూలీలు దుర్మరణం చెందిన ఘటన తూర్పు గోదావరి జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కోరుకొండ మండలం కాపవరం గ్రామంలోని భీశెట్టి గణపతికి చెందిన సూర్య మహాలక్ష్మి మోడ్రన్ రైస్ మిల్లులో రోజు మాదిరిగానే ఆరుగురు జట్టు కూలీలు గోదాములోని ధాన్యం తెచ్చేందుకు కన్వేనర్ బెల్ట్ హైడ్రాలిక్ ట్రాలీ లాకెత్తున్నారు.

**మరో ముగ్గురికి స్వల్ప గాయాలు:**

హైడ్రాలిక్ ట్రాలీ పైకెత్తి ఉండటంతో 11 కేవీ విద్యుత్ తీగలు తగిలాయి. ముగ్గురు కూలీలైన ఆకుల శ్రీరాములు, బలసాని అన్నవరం సత్యనారాయణ, జాజుల వెంకటేశ్వరరావు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు నాగు, యేసు రాజు సీతయ్యలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రైస్ మిల్లుకు వెళ్లే విద్యుత్ తీగలు కిందకి వేలాడి ఉండటంతో ఈ ప్రమాదం జరిగింది. యాజమాన్యం, విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే దుర్ఘటనకు కారణమని కుటుంబ సభ్యులు, స్థానికులు ఆందోళనకు దిగారు. ఈ ఘటనతో బాధిత కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కోరుకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మత విద్వేషాలు రెచ్చగొడితే కఠిన చర్యలు : కిడారి శ్రావణ్ కుమార్



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం పెదకోట పంచాయతీ పర్యటనలో ఉన్న రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. 'అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ' గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్‌రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ నేడు కరుణాకరరెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయి. ఇవి గత ఐదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుంది. ఇప్పుడు గడిచిన మూడు నెలల్లో వృద్ధాప్యం, వ్యాధులు వంటి కారణాలతో 40 ఆవులు మృత్యువాత పడడం జరిగింది. కరుణాకరరెడ్డి ప్రెస్ మీట్‌లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గోసంరక్షణ శాలపై తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక దృష్టి పెట్టడంతోపాటు గోవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై క్రమం తప్పకుండా సమీక్షించడం జరుగుతుంది. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విషప్రచారం చేస్తున్నారు. గోశాలను గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతిరోజూ శుభ్రపరచడం, బ్లీచింగ్ చేయడం జరుగుతుంది. గోశాలను సందర్శించిన భక్తులు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే ఇక్కడ పరిశుభ్రత లేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చనిపోయిన ఆవులకు పోస్టుమార్టం చేయడం లేదు.. అంటూ అర్థరహిత విమర్శలు చేస్తున్నారు. సహజ మరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదు. ఏదైనా ప్రమాదంతోగానీ, అనుమానాస్పదంతో జరిగితే తప్పనిసరిగా పోస్టుమార్టం చేయడం జరుగుతుంది. జనన, మరణాల రిజిస్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిస్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. లేగదూడలను పసిబిడ్డలుగా భావిస్తూ గోశాల సిబ్బంది సేవలందిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం మీద గానీ టీటీడీ దేవస్థానం మీద తప్పుడు ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

# టీటీడీ ఆస్తులు దోచుకున్న వ్యక్తి కరుణాకర్‌రెడ్డి

**● భయంతోనే టీటీడీ గోశాలపై గోబెల్స్ ప్రచారం : గండి బాబ్జి**



విశాఖపట్నం (చైతన్యరథం): టీటీడీ ఛైర్మన్ ముసుగులో భూమన కరుణాకర్‌రెడ్డి ఆస్తులు దోచుకున్నారని, ఛైర్మన్‌గా ఉన్న సమయంలో శ్రీవారికే నామం పెట్టిన వ్యక్తి కరుణాకర్‌రెడ్డి అని ఈ విషయం అందరికి తెలుసునని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తొందరలో ప్రతిఫలం అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. గోవుల సంరక్షణకు టీటీడీ లక్షలాది రూపాయలు ఖర్చుపెడుతుందని, టీటీడీ గోవుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. టీటీడీలో గతంలో దోచుకున్న డబ్బులు బయటకు తీయడానికి బోర్డు ఆలోచన చేస్తుందని చెప్పారు. కరుణాకర్‌రెడ్డి దోపిడీలు బయటపడతాయని భయపడి ఎదురుదాడి చేస్తున్నారని అన్నారు. టీటీడీలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కరుణాకర్‌రెడ్డి ఓర్వలేకపోతున్నారు అని ఎద్దేవా చేశారు. టీటీడీలో గోవుల సంరక్షణ ఎలా జరుగుతుందో కరుణాకర్ రెడ్డి స్వయంగా వెళ్లి పరిశీలించాలన్నారు. భక్తులకు టీటీడీ అన్ని వసతులు కల్పిస్తుందని, వైసీపీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళికతో సీఎం చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని, వైసీపీ ప్రభుత్వం హయాంలో ఎన్ని అరాచకాలు జరిగాయో ప్రజలకు తెలుసునన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గొంపా సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్ పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ నిర్వహించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



కురుపాం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు మంచి స్పందన కనిపించింది. వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వచ్చి వినతులను సమర్పించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఆలకించి సంబంధిత అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.

# ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌ను మోడల్ క్లబ్‌గా నిలబెడతాం : ఎమ్మెల్యే గంటా



భీమిలి (చైతన్యరథం): భీమిలి బీచ్ రోడ్లోని తిమ్మాపురం వద్దనున్న వైజాగ్ ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్పై ఇటీవల కాలంలో వ్యతిరేక వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుతో కలిసి స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం ఈ సెంటర్‌ను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. సినీ పరిశ్రమ అభివృద్ధిని కాంక్షిస్తూ 2015లో ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్‌కు శ్రీకారం చుట్టామని, ఇంతకుముందు సెంటర్ కోసం కేటాయించిన ప్రభుత్వ భూమి విషయంలో అభ్యంతరాలు వచ్చినందున ప్రభుత్వ పరంగా కొత్తగా భూ కేటాయింపులు చేస్తామన్నారు. వివాదాలకు దూరంగా ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్‌ను మోడల్ క్లబ్ నిలబెడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర

శ్రీకాకుళం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర చేసినట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం బందరు వానిపేటలో ఆయన పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొని, వీధుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధుల్లో మురుగునీరు, విద్యుత్తు సమస్యలు, తాగునీరు తదితర సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బందరు వానిపేటలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.82లక్షల నిధులు మంజూరు చేశారు. కార్యక్రమంలో మండల అధికా రులు, నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## చంద్రబాబు మంచి పాలనకు అండగా నిలవండి

●రూ.14 కోట్లతో దమయ్యపర్తి మురుగు డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో మంచి పాలన అందించే కూటమి ప్రభుత్వానికి భవిష్యత్తులోనూ అండగా నిలవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో రూ.14 కోట్లతో మూడు వేర్వేరు ప్రదేశాల్లో చేపట్టే దమయపర్తి మురుగు డ్రైన్ కాంక్రీట్ గోడ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. దొడ్డిపట్ల రోడ్డు సెంట్ మేరీస్, పదో వార్డు, నాలుగో వార్డుల్లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమాల్లో కూటమి నాయకులతో కలిసి మంత్రి రామానాయుడు పూజ జరిపి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయా ప్రాంతాల ప్రజలు ఘన స్వాగతం పలికి హారతులు ఇచ్చి దీవించారు. డ్రైన్‌పై చేపట్టబోయే పనులను పరిశీలించారు. పనులకు ఆటంకం లేకుండా డ్రైన్ వెంబడి గ్రావెల్ రహదారి నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... పాలకొల్లుకు దుఃఖదాయినిగా ఉన్న దమయపర్తి డ్రైన్ వలన వర్షాకాలంలో 15 వార్డులు ముంపు లోనే ఉండి వరదలు తలపిస్తున్నాయని దీంతో అవార్డు ప్రజలు ఇబ్బందులు అనుభవిస్తున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచి రూ.6 కోట్లు నిధులు తీసుకువచ్చానన్నారు. ఆ నిధులతో కొంతమేర పనులు చేయగా వైసీపీ నాయకులు అవాంతరాలు, అడ్డంకులు సృష్టించారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పనులను పట్టించుకోకపోగా మంజూరైన నిధులు సైతం రద్దయ్యాయి అన్నారు.రాష్ట్రంలో గత ఐదేళ్లు పనికిమాలిన పనిచేయని జగన్ పాలన నడిచిందని అందుకు దమయపర్తి మురుగు డ్రైన్ ఒక ఉదాహరణ అన్నారు. అధికార అహంకారంతో వైసిపి నాయకులు పదవులు అనుభవించేరే గాని కనీసం అర్బస్త సిమెంటు, ఒక రూపాయి పని చేయించలేకపోయారన్నారు. ఎన్నికల ముందు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని డ్రైను పనులకు నిధులు తీసుకువచ్చి పూర్తి చేస్తానని ఇచ్చిన మాట 9 నెలల్లోనే నిలబెట్టుకుంటున్నానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, డ్రైనేజీ శాఖ ఎస్ ఈ నాగార్జున, ఈ ఈ సిహెచ్ సత్యనారాయణ, ఏ ఈ ఉదయ్, ఇరిగేషన్ ఈ ఈ నారాయణరావు, కూటమి నాయకులు కోడి విజయభాస్కర్, పి.రాంబద్ర రాజు, పెచ్చెట్టి బాబు,గండేటి వెంకటేశ్వరరావు, కర్నేన గౌర్నాయుడు, బోనం చినబాబు, జక్కంపూడి కుమార్, తులా రామలింగేశ్వరరావు, బత్తుల మేరీ నిర్మల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ గోమరణాలపై కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం మానుకోవాలి

● జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి



కోనసీమ (చైతన్యరథం): టీటీడీలో గోమరణాలపై భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉందని అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి మండిపడ్డారు. కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకర్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ మేరకు శనివారం విలేకరులతో మాట్లాడారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తమని అన్నారు. ఆవులకు వృద్ధాప్య, డెలివరీ సమయంలో వ్యాధుల ప్రభావంతో నెలకు సగటున పది ఆవుల వరకు గోశాలలో చనిపోతూ ఉంటాయని గత ఐదేళ్ల గణాంకాలను పరిశీలిస్తే స్పష్టం అవుతుందని చెప్పారు. మూడు నెలల్లో వృద్ధాప్యం, వ్యాధులు వంటి కారణాలతో 40 ఆవుల వరకు చనిపోయాయని తెలిపారు. కరుణాకర్‌రెడ్డి పెట్టిన ప్రెస్‌మీట్‌లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదని చెప్పారు. ఆవుల సంరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని తెలిపారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఇప్పటి ప్రభుత్వంలో అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతిరోజూ గోశాలను శుభ్రపరచడం బ్లీచింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఆవులకు పోస్టుమార్టం చేయలేదని కరుణాకర్‌రెడ్డి అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారన్నారు. సహజ మరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదని చెప్పారు. కరుణాకర్‌రెడ్డి టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టికెట్లు అమ్ముకోవడం, డాలర్లు మాయం చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు కరుణాకర్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెడ్డి అనంత కుమారి డిమాండ్ చేశారు.

## అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

●ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాం

●కోట్లాది రూపాయలతో అనేక ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నాం

●వర్షాకాలం నాటికి పనులు పూర్తి చేస్తామన్న ఎమ్మెల్యే గోరంట్ల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించామని, కోట్లాది రూపాయలతో అనేక ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. శనివారం హుకుంపేట రామకృష్ణనగర్ నందు 1కోటి 37లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేపట్టిన బ్రిడ్జ్ పనులను మరియు ధవలేశ్వరం సాయిబాబా ఆలయం వద్ద 3కోట్ల 80 లక్షల రూపాయలతో మురుగునీరు సంపు, పంపు హౌస్ నూతన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్‌కిరణ్‌తో కలిసి పాల్గొన్నారు.

ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల అభివృద్ధి కుంటుపడిపోయిందని, మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని తెలిపారు. హుకుంపేట నందు ఆవ కాలువపై 1కోటి 37 లక్షల రూపాయలతో భారీ కల్వర్టు నిర్మించడం జరుగుతుందని, అలాగే ఈ రోడ్డును మరింత ఆధునీకరణతో మధ్యలో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసి ఫోర్ లైన్ రోడ్డు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ ప్రధాన సమస్య ఆవా కాలువని రాజమండ్రి మొత్తంలో ఉన్న మురుగునీరు వర్షపు నీరు ఈ కాలవ ద్వారానే ధవలేశ్వరం వరకు చేరుతుందని, వర్షాకాలంలో గోదావరి నీటిమట్టం ఎక్కువగా ఉన్నప్పుడు నీరు బయటకు పోయే మార్గం లేక హుకుంపేట, నేతాజీనగర్, రామకృష్ణ నగర్ ప్రాంతాలు ముంపుకు గురి అవుతున్నాయని, వర్షాకాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో మరియు ఇతర అధికారులు, ప్రజలు సహకారంతో ఆవ కాలువపై అనేక ఆక్రమణలు తొలగించడం జరిగిందని, మరికొన్ని తొలగించాల్సి ఉందని అధికారులు సంయుక్తంగా పనిచేస్తున్నారని తెలిపారు. త్వరలో ఎస్.టి.పి ప్లాంట్ పూర్తి అవుతుందని మురుగునీరు కాకుండా శుద్ధి చేసిన నీటిని ఈ కాలువ ద్వారా ధవలేశ్వరం వద్ద పంపు చేసి గోదావరిలోకి వదలడం జరుగుతుందని తెలిపారు. ఒక బృహత్తర కార్యక్రమానికి నాంది పలికామని 3 కోట్ల 80 లక్షల రూపాయలతో ధవలేశ్వరం వద్ద నిర్మించే సంపు మరియు పంప్ హౌస్ వల్ల అనేక ప్రాంతాలు ముంపు బారిన పడకుండా ఉంటాయని తెలిపారు. అలాగే రాబోయే పుష్కరాల నాటికి ఈ కాలువను మరింత విస్తరణ చేసి 550 కోట్ల రూపాయలతో భారీ ప్రాజెక్టు నిర్మించేందుకు కృషి చేస్తానని, ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే రాజమండ్రి నగర మరియు రూరల్ రూపురేఖలు మారబోతున్నాయని తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో కృష్ణా జిల్లా టాప్...
## చివరి స్థానంలో అల్లూరి, అనకాపల్లి



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండియర్ వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి.. ఇంటర్ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండియర్ వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి.. ఇంటర్ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు.. పరీక్షా ఫలితాలను విడుదల చేసిన విద్యా శాఖామంత్రి లోకేష్ .. ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాలు గత దశాబ్దంలో అత్యధిక పాస్ శాతంతో వెలువడడం గర్వంగా ఉందన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం 70శాతం మంది ఉత్తీర్ణత.. ఇంటర్ ద్వితీయ సంవత్సరం 83శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో కృష్ణా జిల్లా 93 శాతంతో మొదటి స్థానంలో ఉండగా.. 73 శాతంతో చివరి స్థానంలో అల్లూరి, అనకాపల్లి జిల్లాలు నిలిచాయి. ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల్లో గణనీయమైన వృద్ధి కనిపించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2వ సంవత్సరం పాస్ శాతం 69కి చేరింది.. ఇది గత 10 ఏళ్లలో అత్యధికం. మొదటి సంవత్సరం పాస్ శాతం 47%గా ఉంది.. ఇది గత దశాబ్దంలో రెండవ అత్యధిక శాతం. ఈ విజయం విద్యార్థులు, జూనియర్ లెక్చరర్లు, ప్రతీ ఒక్కరి కృషికి ఉదాహరణ అని లోకేష్ పేర్కొన్నారు. ఈసారి విజయాన్ని సాధించలేకపోయిన విద్యార్థులు నిరాశ చెందొద్దని.. మరింత కృషి చేసి, మరింత బలంగా తిరిగివచ్చేలా ప్రయత్నించండి.. అని సూచించారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు కలగాలని కోరుకుంటున్నాను. మీరు నిరంతరం నేర్చుకుంటూ, ఎదుగుతూ, విజయాలను సాధిస్తూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.. అని లోకేష్ పేర్కొన్నారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 26 జిల్లాల్లో మొత్తం 1535 కేంద్రాల్లో జరిగాయి.. దాదాపు 10,58,892 మంది విద్యార్థులు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు జరిగిన పరీక్షలకు హాజరయ్యాయి.. పరీక్షలు పూర్తైన కేవలం 20 రోజుల్లోనే మూల్యాంకనం ప్రక్రియ పూర్తి చేసిన ఇంటర్ బోర్డు.. గతేడాది మాదిరిగానే ఈ సారి కూడా సరిగ్గా ఏప్రిల్ 12వ తేదీన ఫలితాలను విడుదల చేసింది.

## వేసవి సెలవుల దృష్ట్యా మరిన్ని ప్రత్యేక రైళ్లు... 14 ప్రత్యేక సర్వీసులు

అమరావతి (చైతన్యరథం): దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. వేసవి సెలవుల దృష్ట్యా మరిన్ని ప్రత్యేక రైళ్లను నడిపేందుకు నిర్ణయించినట్లు ప్రకటించింది. విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు, అలాగే కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు వీటిని నడపనున్నట్లు వెల్లడించింది. విశాఖ, బెంగళూరు, తిరుపతి, కర్నూలు ప్రాంతాల మధ్య మొత్తం 42 వీక్లీ రైళ్లను నడిపేందుకు సిద్ధమైనట్లు తెలిపింది. ఈ ప్రత్యేక రైళ్లు ఏప్రిల్ 13 నుంచి మే నెలాఖరు వరకూ ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. విశాఖ–బెంగళూరు మధ్య 14 ప్రత్యేక రైళ్లు నడుస్తాయని దక్షిణ మధ్య రైల్వే అధికారి తెలిపారు. విశాఖ– బెంగళూరు రైలు ఆదివారం రోజున విశాఖపట్నం నుంచి తిరుగు ప్రయాణం సోమవారం రోజున బెంగళూరు నుంచి అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ రైలు ఏలూరు, విజయవాడ, ఒంగోలు, దువ్వాడ, గూడూరు, రేణిగుంట, జోలార్‌పేట్, కుప్పం, బంగారుపేట, కృష్ణరాజపురం, అనకాపల్లి, యలమంచిలి, సామర్లకోట, రాజమండ్రి, నెల్లూరు స్టేషన్లలో ఆగుతుందని చెప్పారు. అలాగే వీటిల్లో 2ఏసీ, 3ఏసీ, స్లీపర్, జనరల్ కోచ్‌లు ఉంటాయని వెల్లడించారు. 08581, 08582 నంబర్ గల రైళ్లు ఆయా స్టేషన్లలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. విశాఖ– తిరుపతి మధ్య 14 రైళ్లు నడుస్తాయని రైల్వే అధికారులు తెలిపారు. అయితే విశాఖపట్నం– తిరుపతి రైలు ప్రతి బుధవారం విశాఖ నుంచి తిరుగు ప్రయాణం గురువారం రోజున తిరుపతి నుంచి ఉంటుందని వెల్లడించారు. 08548, 08547 నంబర్ల గల రైళ్లు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇవి నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట, కైకలూరు, గుడివాడ, దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, స్టేషన్లలో ఆగుతాయని చెప్పారు.

## గోమరణాలపై భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం

- మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకే అసత్య ప్రచారాలు
- రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య



మంగళగిరి (చైతన్యరథం): ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మండిపడ్డారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... భూమన కరుణాకర్‌రెడ్డి టీటీడీ గోమరణాలపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. కోటి మంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ కరుణాకరరెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తమని చెప్పారు. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయని, ఇవి గత ఐదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందన్నారు. కరుణాకర్ రెడ్డి ప్రెస్‌మీట్‌లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదని, ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. గోసంరక్షణశాలపై తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు గోవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై క్రమం తప్పకుండా సమీక్షించడం జరుగుతుందని చెప్పారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోశాలను గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి రోజూ శుభ్రపరచడం, బ్లీచింగ్ చేయడం జరుగుతుందన్నారు. గోశాలను సందర్శించిన భక్తులు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే ఇక్కడ పరిశుభ్రత లేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన నక్కా





వేమూరు (చైతన్యరథం) : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట ఓ వరమని మాజీమంత్రి నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. నియోజకవర్గానికి చెందిన పలువురికి శనివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. రూ.3,83,506 విలువైన చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు.

## గిరిజనుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఆశయం

●టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. ధారునాయక్



అమరావతి (చైతన్యరథం): గిరిజన బిడ్డలకు మేలు చేయాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, గత వైసీపీ ప్రభుత్వం ఐదుళ్లలో గిరిజనుల అభివృద్ధికి 92 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే రూ.1,005కోట్లు నిధులను మంజూరు చేసిందని టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు ఎం.ధారునాయక్ పేర్కొన్నారు. ఆదాయం, రాజకీయ ప్రయోజనాలు వంటివి ఆశించకుండా గిరిజన బిడ్డలకు మేలు చేయాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. గత వైసీపీ ఐదేళ్లలో పాలనలో రాష్ట్రంలో కేవలం 92 కిలోమీటర్ల రోడ్లు వేయగా, కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రూ.1,500కోట్లతో 1069 కిమీ రహదారులు నిర్మించిందిన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన గ్రామాల అనుసంధాన రోడ్లను నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో అడవి తల్లికి బాటలు పడుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యంతో ప్రతిరోజు ఏజెన్సీ ప్రాంతాల్లో డోలి మోతలు ఎక్కువైయ్యాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏజెన్సీలలో రహదారుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం ఉన్న నిధులను అడ్డగోలుగా నిధులను దారి మళ్లించారు. రాష్ట్రంలో 2605 గిరిజన ఆవాసాలు ఉంటే వాటిలో 1177 ఆవాసాలకు రోడ్డు మార్గం లేదు. ప్రస్తుతం ఆటవితల్లి బాట కార్యక్రమంలో1069 గిరిజన అవసాలకు రోడ్ కనెక్టివిటీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నది. గత వైసీపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. కూటమి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను గాడిన పెట్టి అభివృద్ధికి బాటలు వేస్తుంది అని ఎం.ధారునాయక్ పేర్కొన్నారు.

## టీటీడీ గోమరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం



జగ్గయ్యపేట (చైతన్యరథం): మత విద్వేషాలు రెచ్చ గొట్టేందుకు వైసీపీ కుట్రకు పాల్పడుతోందని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం మండిపడ్డారు. శనివారం జగ్గయ్యపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నెట్టెం రఘురాం మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా జగన్ రెడ్డి డైరెక్షన్‌తో టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ' గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి జగన్ రెడ్డి టీటీడీ ఛైర్మన్ గా నియమించారు. ఇప్పుడు మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. ఒక్కరోజైనా జగన్ రెడ్డి సతీసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారా? టీటీడీ సాంప్రదాయాలను పాటించి రిజిష్టరులో సంతకం చేసి ఒక్క రోజైనా టీటీడీ సాంప్రదాయాలను గౌరవించావా? గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ నేడు కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయి. ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుంది. ఇప్పుడు గడిచిన మూడు నెలల్లో వృద్ధాప్యం, వ్యాధులు వంటి కారణాలతో 40 ఆవులు మృత్యువాత పడడం జరిగింది. కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్ లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారు. గోశాలను గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతిరోజూ శుభ్రపరచడం, బ్లీచింగ్ చేయడం జరుగుతుంది. గోశాలను సందర్శించిన భక్తులు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే ఇక్కడ పరిశుభ్రత లేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. జనన, మరణాల రిజిష్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిస్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నాస్తికుడు కరుణాకర్ రెడ్డి నేను నాస్తికుడినని స్వయంగా కరుణాకరరెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా? ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు పోలీసువారు పరిశీలించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఆరు వరుసలుగా ఎన్‌హెచ్ 65 మచిలీపట్నం పోర్టుకు విస్తరణ

మచిలీపట్నం (చైతన్యరథం): జాతీయ రహదారి-65ని ఆరు వరుసలుగా విస్తరించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కార్యాచరణ ఆరంభించింది. నేషనల్ హైవేలను నౌకాశ్రయాలకు అనుసంధానం చేసే ప్రాజెక్టులో భాగంగా ఈ రహదారిని మచిలీపట్నం పోర్టు వరకూ విస్తరిస్తారు. ఇందుకోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేస్తున్నారు. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు జాతీయ రహదారి 63 కిలోమీటర్ల మేర ఉంది. ఇందులో అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు కంకిపాడు-ఉయ్యూరు మధ్య చలివేంద్రపాలెం దగ్గరలో క్రాస్ అవుతుంది. అక్కడి నుంచి మచిలీపట్నం వరకు 44 కిలోమీటర్ మేర ప్రస్తుతం ఉన్న నాలుగు వరుసల మార్గాన్ని 6 వరుసలుగా విస్తరిస్తారు. మచిలీపట్నం వద్ద ఒంగోలు-కత్తిపూడి నేషనల్ హైవే రెండు వరుసలుతో ఉంది. ఇందులో మాచవరం రైస్‌మిల్లు వరకు 4 కిలోమీటర్లు నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. మాచవరం రైస్ మిల్లు వద్ద నుంచి పోర్టుకు 3.7 కిలోమీటర్లను నాలుగు వరుసలతో కొత్తగా రహదారిని నిర్మిస్తారు. వీటిలో ఆరు వరుసలుగా విస్తరించనున్న 44 కిలో మీటర్లతో పాటు 3.7 కిలో మీటర్లు మేర నాలుగు వరుసల హైవే నిర్మాణాన్ని ఎన్ఎహెచ్ఏఐ చేపడుతుంది. ఒంగోలు-కత్తిపూడి హైవేలో 4 కిలోమీటర్ల మేర విస్తరించే పనులను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ పర్యవేక్షిస్తుంది. మొత్తంగా ఈ రహదారికి చెందిన డీపీఆర్ తయారీ బాధ్యత చైతన్య, ఎంఎస్ పార్క్ జేవీ సంస్థకు అప్పగించారు. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఉన్న హైవేలో ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే ప్రాంతం నుంచి మాత్రమే రహదారిని విస్తరించనున్నారు. విజయవాడ బెంజ్ సర్కిల్ నుంచి పోరంకి, పెనమలూరు జంక్షన్, కంకిపాడు మీదుగా చలివేంద్రపాలెం వరకు 19 కిలోమీటర్ల మేర ఉన్న మార్గాన్ని 6 వరుసలుగా విస్తరించడంపై ఇంకా స్పష్టత లేదు. విజయవాడ పరిధిలోనే వాహన రద్దీ ఈ పరిధిలోనే ఎక్కువగా ఉంటుంది. హైవే నుంచి పోర్టు కనెక్టివిటీకి %చీనాూ×% ప్రాధాన్యం ఇస్తోందని, ఇందులో భాగంగా ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే ప్రాంతం నుంచే పోర్టుకు అనుసంధానంపై ప్రస్తుతం దృష్టిపెట్టినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.



## తెలుగుదేశం పార్టీలో కొత్త వ్యవస్థ

●60 మంది ఓటర్లకు ఇద్దరు సాధికార సారధులు

●రాబోయే 40 సంవత్సరాలకి టీడీపీ కోసం బలంగా పనిచేసే వారిని ఎన్నుకోండి

●కార్యకర్తల సమావేశంలో వెల్లడించిన గన్నవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు వద్రాణం హరిబాబు

గన్నవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధిష్టానం సంస్థాగత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా ప్రభుత విప్, గన్నవరం నియోజకవర్గ శ్యాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం బాపులపాడు మండల టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా గన్నవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు వద్రాణం హరిబాబునాయుడు పాల్గొని నేతలకు దిశనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు మాట్లాడుతూ కుటుంబ సాధికార సారధులు నియామకాలను వేగవంతం చేసి త్వరితగతిన తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపాలని నేతలకు వివరించారు. అనంతరం వద్రాణం హరిబాబునాయుడు మాట్లాడుతూ... ఈనెల 20వ తేదీ లోపు కె.ఎస్.ఎస్‌ల నియామకాలు పూర్తి చేసి అనంతరం టీడీపీ పార్టీ పట్ల క్రమశిక్షణతో పనిచేసేవారిని బూత్ కమిటీల ఇంచార్జిలుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 22వ తేదీ లోపు నూతన గ్రామ కమిటీలను పూర్తి చేయాలని, రాబోయే 40 సంవత్సరాలకు టీడీపీ పార్టీ కోసం కష్టపడి పనిచేసేవారని నాయకులుగా నియమించాలని శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. గత 5 సంవత్సరాలు కష్టపడి పని చేసిన సీనియర్ నాయకులకు గుర్తింపునిస్తూ తగిన విధంగా పదవులు కేటాయించాలని నాయకత్వాన్ని కోరారు.



# టీటీడీపై దుష్ప్రచారం దుర్మార్గం

## మాజీచైర్మన్ భూమనపై ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఫైర్



కోవూరు, (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టకు భంగం కలిగించాలని ప్రయత్నించిన వారెవరైనా ఆ దేవదేవుడి ఆగ్రహానికి గురికాక తప్పదని టీటీడీ పాలక మండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. వృద్ధ్యాప్యం కారణంగా టీటీడీ గోశాలలో గోవుల సహజ మరణాలపై దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకుల వాఖ్యలను ఆమె ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయన్న కరుణాకర్ రెడ్డి మాటలు పచ్చి అబద్ధాలన్నారు. ఎక్కడో చనిపోయిన గోమాతల ఫోటోలను మార్ఫింగ్ చేసి దురుద్దేశాలు ఆపాదిస్తున్నారని ఆమె మండి పడ్డారు. కోటి మంది దేవతలకు సమానమైన గోమాతలపై దుష్ప్రచారం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. టీటీడీ గోశాలలో గోవుల సంరక్షణ కోసం దాదాపు 260 మంది పని చేస్తుంటారన్నారు. వృద్ధ్యాప్యం కారణంగా గోవుల సహజ మరణాలు సర్వ సాధారణ విషయమని ఇందులో భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. గోవుల సహజ మరణాలపై అసత్య ప్రచారాలు చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించే వారిపై చట్టపర తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారాలు

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

కావలి, (చైతన్యరథం): టీటీడీ గోమరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని, మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేపట్టారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. గోవుల సహజ మరణాలపై అసత్య ప్రచారాలు చేస్తూ టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించే వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర



ఒంగోలు, (చైతన్యరథం): టీటీడీ గో మరణాలపై అసత్య ప్రచారం తగదని, భూమన కరుణాకరరెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేస్తున్నారని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ టూరిజం పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా.నూకసాని బాలాజీ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అదో నల్లరాయి దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు. టీటీడీలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్‌లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదని, ఎక్కడివో వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గోశాలను సందర్శించిన భక్తులు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే ఇక్కడ పరిశుభ్రత లేదంటూ తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. సహజ మరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదని, ఏదైనా ప్రమాదంతోగానీ, అనుమానాస్పదంతో జరిగితే తప్పనిసరిగా పోస్టుమార్టం చేయడం జరుగుతుందన్నారు. జనన, మరణాల రిజిష్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిష్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.తాను నాస్తికుడినని స్వయంగా కరుణాకరరెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. వెంకటేశ్వరస్వామిదేముంది ఒక నల్ల రాయి దానిని పెకిలించేస్తానంటూ గతంలో ప్రకటించలేదా? అని నిలదీశారు. టీటీడీని కూడా ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చేశారన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్నందుకు, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు కరుణాకర్ రెడ్డిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# టీటీడీని భ్రష్టు పట్టించిన కరుణాకరరెడ్డి కంపెనీ

తిరుపతి, (చైతన్యరథం): టీటీడీ ప్రతిష్టపై దిగజారుడు విమర్శలు చేస్తూ అప్రతిష్ట పాలు చేయాలని మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు భూమన అభినయ రెడ్డి కంకణం కట్టుకున్నారని రాష్ట్ర యాదవ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో శాప్ చైర్మన్ రవి నాయుడు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ రెడ్డి బురద జల్లే కుట్రకు తెరలేపారన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని, శ్రీవారితో పెట్టుకుంటే ఏమి జరుగుతుందో గతంలో చవిచూసారని, ఇప్పుడు అదే జరుగుతుందన్నారు. ఇంకా కొంతమంది టీటీడీలో అధికారులు భూమన కరుణాకర్ రెడ్డికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, త్వరలోనే వారి భరతం కూడా పడతామన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ టిటిడి



## ఆవుల మృతి ప్రచారంలో కుట్ర

### రవి నాయుడు, నరసింహ యాదవ్

గోశాలలో గోవుల మృతి వెనుక కుట్ర కోణం దాగి ఉందని, గతంలో ఇక్కడ పనిచేసిన హరినాధ రెడ్డి భూమన కరుణాకర్ రెడ్డికి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడని, స్వదేశీ ఆవుల పేరుతో పెద్ద డ్రామాని నడిపారని దానిని త్వరలో బయట పెడతామన్నారు. ఇంకా టీటీడీపై, కూటమి ప్రభుత్వంపై కుట్ర కోణాలు చేయడానికి పూనుకున్నారని రాష్ట్ర ఇంటలిజెన్స్ దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడెక్కడో చనిపోయిన ఆవుల ఫోటోలను తీసుకువచ్చి గోసాలలో చనిపోయినట్లుగా చూపుతూ భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని, దీనిపై టీటీడీ స్పందించి భూమన కరుణాకర్ రెడ్డి పై కేసు నమోదు చేయాలన్నారు. అలానే డిప్యూటేషన్ పద్ధతిలో టిటిడి కి వచ్చిన కొంతమంది అధికారులు ఇక్కడే తిష్ట వేసి ఉన్నారని, వారిని త్వరలోనే వారి మాతృ శాఖకు పంపే ప్రయత్నం జరుగుతుందన్నారు. టిటిడిపై నిందారోపణలు చేస్తున్న విషయమై నరసింహ యాదవ్ నేతృత్వంలో టీటీడీ చైర్మన్‌ను కలిసి చర్చించనున్నమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో, టీడీపీ జోనల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, మహేష్ యాదవ్, సుబ్బు యాదవ్, కొట్టే హేమంత్ రాయల్, వెంకటేష్ పాల్గొన్నారు.

# గ్యాస్ లీకేజీ ఘటనపై సోమిరెడ్డి ఆరా

**తీవ్రత తక్కువేనన్న అధికారులు, అనుచరులు**

**ఊపిరి పీల్చుకున్న ఎమ్మెల్యే బాధితులు కోలుకోవాలని ఆకాంక్ష**



సర్వేపల్లి, (చైతన్యరథం): తోటపల్లి గూడూరు మండలం వరకవిపూడి పంచాయతీ పరిధిలోని అనంతపురంలో ఉన్న వాటర్ బేస్ రొయ్యల ప్రాసెసింగ్ ప్లాంటు అమ్మోనియా గ్యాస్ లీకైన ఘటనపై సర్వేపల్లి ఆరా తీసిన అధికారులతో పాటు టీపీ గూడూరు మండల టీడీపీ నాయకుల ద్వారా శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమాచారం తెలుసుకున్నారు. గ్యాస్ లీకేజీ ప్రభావం స్వల్పమేనని, అది కూడా ప్లాంటు వరకే పరిమితమైందని, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడలేదని నాయకులు వివరించారు. అమోనియా గ్యాస్ ప్రభావంతో అస్వస్థతకు గురైన వాటర్ బేస్ కంపెనీ ఉద్యోగులు, కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రజల చెంతకు..ప్రజా నేత

## కావలిలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వినూత్న కార్యక్రమం

కావలి, చైతన్యరథం): ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి ఇంటి వద్దే సమస్యలను పరిష్కరిస్తున్నారు. అధికారులతో కలిసి ఇంటింటికీ తిరుగుతున్నారు. కావలి వెంగళరావు నగర్ 25వ వార్డులో ఇంటింటికీ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. 25వ వార్డులో సమస్యల గురించి మీడియాతో మాట్లాడారు.

## సమస్యలపై మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి

### - టీడీపీ నాయకురాలు మంజుల



నెల్లూరు, (చైతన్యరథం): మున్సిపల్ శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలోని స్థానిక మూడవ డివిజన్ ప్రశాంతినగర్ బైపాస్ రోడ్డు ప్రాంతంలో మున్సిపల్ అధికారులు కాలువల్లో జంగిల్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు మూడు, నాలుగు, ఐదు, డివిజన్ల తెలుగుదేశం పార్టీ మహిళా శక్తి క్లస్టర్ ఇంచార్జ్ ఏ మంజుల దగ్గరుండి కాలువల్లోని షిల్టును పూర్తిగా తొలగించి హైడ్రోస్ప్రే బ్లీచింగ్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి నారాయణ సార్ గారు పారిశుద్ధ్యం, తాగునీటి పై ప్రత్యేక దృష్టి సారించారని దోమల నివారణ కొరకు ప్రత్యేక క్లీనింగ్ అవసరమైన స్వి సింగ్ మిషిన్లు ఏర్పాటు చేసి త్వరలోనే దోమలు లేని నగరంగా నెల్లూరు నగరాన్ని తీర్చి దిద్దుతారని ఈ సందర్భంగా మంజుల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అకాలవర్షంతో అన్నదాత కుదేలు

**ఆదుకోవాలని ప్రభుత్వానికి నివేదిక, దర్శి టీడీపీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, (చైతన్యరథం): మండలం, శనివారం ఎర్రఓబనపల్లి లోని బీర తోట రైతులను, చందలూరు గ్రామంలోని బొప్పాయి పంట రైతులను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి పంటలను పరిశీలించారు. రైతులను ఆర్టికల్చర్, పంచాయతీ సెక్రెటరీ అధికారులతో పాటు పరామర్శించారు. మాట్లాడుతూ అనుకోని వర్షాల కారణంగా గత రెండు రోజులు క్రితం గాలివానకు దర్శి నియోజకవర్గంలో బొప్పాయి, బీర, పొగాకు, మిర్చి, కంది పంటల కు అపార నష్టం సంభవించడం బాధాకరమన్నారు. వ్యవసాయ అధికారులకు వెంటనే పంట నష్టాలు అంచనాలు వేసి జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆమె కోరారు. గాలివానకు నష్టపోయిన ప్రతి రైతును మన కూటమి ప్రభుత్వం ఆదుకునేందుకు ప్రయత్నిస్తానని డాక్టర్ లక్ష్మీ హామీ ఇచ్చారు. జరిగిన నష్టం అంచనాలపై అధికారుల నుండి నివేదికలు అందుకొని సంబంధిత ఫోటోలతో వ్యవసాయ శాఖామాత్యులు గౌరవనీయులు అచ్చం నాయుడును కూడా కలిసి రైతుల న్యాయం జరిగేందుకు కృషి చేస్తానన్నారు. పంటల బీమా అమలయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు ఇలాంటి విపత్తులు జరగడం చాలా బాధాకరమన్నారు. ఏది ఏమైనా మన కూటమి ప్రభుత్వంలో రైతులు అన్ని విధాల అండగా ఉంటామని ఆమె వివరించారు. ఇప్పటికే మిర్చి, పొగాకు ధరలపై కేంద్రంతో మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ మాట్లాడారన్నారు. రైతుల తరపున మన ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గతంలో టమోటా రైతులకు గిట్టుబాటు ధర లేని సందర్భంలో పట్టణాలలో నగరాలలో రైతు బజార్లలో టమాటాలు అమ్మడం జరిగిందని ఇలా రైతుల కోసం రైతుల అభ్యున్నతి కోసం మన ప్రభుత్వం ముందుండి పనిచేస్తుందని ఆమె వివరించారు. రైతు ప్రభుత్వాన్ని మనం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని లక్ష్మీ వివరించారు. ఈ కార్యక్రమం లో ఎర్రబనపల్లి, చందలూరు గ్రామ రైతులు మరియు మండల నాయకులు సానే సుబ్బయ్య, చిన్నా, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, టిడిపి జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# భూమనకు దమ్ముంటే గోశాలకు వచ్చి తన ఆరోపణలు నిరూపించాలి

### ఐదేళ్లపాటు శ్రీవారిని దోచుకున్న దుష్టద్వయం భూమన, వైవీ సుబ్బారెడ్డి
### టీటీడీ గోశాలపై అసత్య ఆరోపణలతో దెబ్బతిన్న భక్తుల మనోభావాలు



**అనంతపురం, (చైతన్యరథం):** ప్రపంచవ్యాప్తంగా ఉన్న కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలను టీటీడీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి దెబ్బతీశాడని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో టీటీడీ పవిత్రతను మంటగలిపారని, శ్రీవారి భక్తులు వైసీపీ పాలనను అసహ్యించుకున్నారని వ్యాఖ్యానించారు. టీటీడీ గోశాలలో 100 గోవులు మృతిచెందాయని భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేసి టీటీడీ పవిత్రతను దెబ్బతీయాలను ప్రయత్నం చేయడం శ్రీవారి భక్తులను అవమానించడమేనని తెలిపారు. శ్రీవారిని అడ్డుపెట్టుకుని టీటీడీని అడ్డగోలుగా దోచుకుని, శ్రీవారి సంపదను కొల్లగొట్టి, రోజుకు వందలాది టిక్కెట్లను అమ్ముకుని, ఎర్రచందనం స్మగ్లింగ్ చేసిన భూమన కరుణాకర్ రెడ్డి ఇప్పుడు హిందూధర్మం, సనాతనధర్మం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతపురంలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ టీటీడీ మాజీచైర్మన్, వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి టీటీడీని అప్రతిష్టపాల్జేసే విధంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా, మతవిద్వేషాలను రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యానించాడన్నారు. టీటీడీ గోశాలలో 100కు పైగా గోవులు మృతిచెందాయని అసత్య ఆరోపణలు చేశాడు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక టీటీడీ పవిత్రతను దెబ్బతీయాలని భూమన ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడన్నారు. గత ఐదేళ్లలో టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగింది, భక్తులు ఛీదరించుకునేలా భూమన, వైవీ సుబ్బారెడ్డి వ్యవహరించారని గుర్తుచేశారు. అనేక అవకతవకలు, కుంభకోణాలు, డాలర్లమాయం, టిక్కెట్లు అడ్డగోలుగా అమ్ముకుని కోట్లు ఆర్జించడం వంటి చర్యలకు పాల్పడ్డారు.

బీఆర్ నాయుడు నాయకత్వం, సీఎం సూచనలు, సలహాల మేరకు టీటీడీ పరువు, ప్రతిష్టలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నారు. భక్తులకు అనేక సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామన్నారు. భూమన ప్రెస్ మీట్‌లో చూపించిన మృత గోవుల ఫోటోలు టీటీడీ గోశాలకు చెందినవి కావన్నారు. నిన్న గోశాలను సందర్శించిన భక్తులు గోశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈఓ, ఏఈఓ, చైర్మన్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారన్నారు. గోవుల యోగక్షేమాలు చూసేందుకు 266 మంది సిబ్బంది పనిచేస్తున్నారన్నారు.

జనన, మరణాల లెక్కలను కరుణాకరరెడ్డి వస్తే చూపిస్తామనాన్నరు. జియో ట్యాగింగ్ లేదని చెప్పిన భూమన వస్తే మేం కళ్లకు కట్టినట్లు చూపిస్తాంమని సవాలు చేశారు. ఒంటిమిట్ట కోదండరాముడి కళ్యాణం అంగరంగ వైభవంగా జరగడాన్ని చూసి వైసీపీ నేతలు జీర్ణించుకోలేక భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా అసత్య ఆరోపణలకు దిగారన్నారు. వైసీపీ నేతలకు కులాలు, మతాలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం అలవాటేనన్నారు. ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణాన్ని కన్నులపండుగగా నిర్వహించాం, భక్తులకు మంచి సౌకర్యాలు ఏర్పాటు చేశాం, దీన్ని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేక భక్తులను అయోమయానికి గురిచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. తిరుమల కొండపై నల్లరాయి తప్ప ఏమీ లేదు, దాన్ని పెకిలిస్తాను, నల్లరాయికి మొక్కాల్సిన అవసరం లేదు, చెప్పులు వేస్తాను అని అన్న భూమనకు శ్రీవారిపై భక్తి ఉందా? ఇతను ఈరోజు సనాతన ధర్మం, హిందూధర్మం, ఆధ్యాత్మికంగా మాట్లాడడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే. టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన భూమన దేవుడిని అడ్డుపెట్టి డబ్బులు సంపాదించాడన్నారు. చైర్మన్ స్థానంలో ఉండి రోజుకు కొన్ని వందల టిక్కెట్లు అమ్ముకున్నారు. అక్రమాలకు పాల్పడ్డారన్నారు. భూమన, భూమన కొడుకు చిత్తూరు జిల్లాలో ఎర్రచందనం స్మగ్లింగ్ ఓ వైపు, శ్రీవారిని అడ్డుపెట్టి టీటీడీని కొల్లగొట్టారు. జగన్మోహన్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి తమ కుటుంబాల్లో జరిగే కార్యక్రమాలను ఏ మత సాంప్రదాయంలో చేశారో సమాధానం చెప్పాలన్నారు. నేటికీ ఇతర మతాల సాంప్రదాయంలోనే నడుస్తున్నారన్నారు.

జగన్ సీఎంగా ఉన్నప్పుడు టీటీడీ ఎంత అప్రతిష్టపాలైందో భక్తులే వీడియోలలో చెప్పారన్నారు.

చంద్రబాబు సీఎంగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రక్షాళన మొదలుపెట్టామన్నారు. సామాన్య భక్తులకు శ్రీవారి దర్శనాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. వైసీపీ పాలనలో టీటీడీలో తెచ్చిన మార్పులు ఏంటి? భక్తుల సౌకర్యాల కోసం ఏమైనా మార్పులు తెచ్చిన దాఖలాలు లేవన్నారు. టీటీడీలో తెచ్చిన సంస్కరణలన్నీ ఎన్టీఆర్, చంద్రబాబు సీఎంలుగా ఉన్నప్పుడు తీసుకున్నవే లేనిపోని కుట్రలు, కుతంత్రాలతో టీటీడీపై అసత్య ప్రచారాలను భూమన చేస్తున్నారు, భక్తులను అయోమయానికి గురిచేయడం దారుణం. భూమన వ్యాఖ్యలపై తిరుమల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నామన్నారు. కనీసం రానున్న కాలంలో అయినా భూమన టీటీడీ గురించి మాట్లాడే ముందు నాలుక దగ్గరపెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయిన విషయాన్ని భూమన నిరూపించే దమ్ముందా? నిరూపిస్తే తాను టీటీడీ మెంబర్ పదవి, మడకశిర శాసనసభ్యుడి పదవికి రాజీనామా చేస్తాం...నిరూపించలేకపోతే భూమన రాజకీయ సన్యాసం చేస్తాడా? అని సవాలు విసిరారు. వైసీపీ వాళ్లు టీటీడీపై చేస్తున్న ఆరోపణలు, అసత్య ప్రచారాలను భక్తులెవరూ నమ్మవద్దని, వైసీపీ నేతలు చెప్పిన విధంగా టీటీడీలో ఎప్పటికీ జరగవన్నారు. ఒంటిమిట్టను మరో భద్రాచలం చేయాలని చంద్రబాబుగారు భావిస్తే, దాని విలువను జగన్ దిగజార్చాలని ప్రయత్నించాడని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో అనేక క్రైస్తవ మిషనరీలు, పాస్టర్లపై దాడులు, హత్యలు జరిగాయి, ఆస్తులు



దోపిడీకి గురయ్యాయి. చంద్రబాబు పాలనలో అన్ని మతాలను గౌరవించారన్నారు. భూమన వంటి దుర్మార్గులు చేస్తున్న అసత్య ప్రచారాలను శ్రీవారి భక్తులెవరూ నమ్మవద్దని కోరుతున్నానన్నారు.

## విరుచుకుపడిన ఎమ్మెల్యే కాకర్ల

**ఉదయగిరి, (చైతన్యరథం):** మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగిస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ గోమరణాలపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. నేను నాస్తికుడిని అని స్వయంగా భూమున కరుణాకర్ రెడ్డి ప్రకటించుకున్న విషయం నిజం కాదా, వెంకటేశ్వర స్వామి దేముంది ఒక నల్ల రాయి దానిని పెక్కిలించి వేస్తానంటూ గతంలో చేసిన వ్యాఖ్యలు నిజం కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ గా ఉన్న సమయంలో ఫార్మా టీవీల కుంభకోణం తాళిబొట్ల కుంభకోణం టికెట్లు అమ్ముకోవడం డాలర్ల మాయం చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడలేదా, కోవిడ్ సమయంలో



ప్రసాదాలను పక్కదారి పట్టించలేదా.. ఆయన కుమార్తె నేహా రెడ్డి పెళ్లిని క్రైస్తవ మత ఆచారాలతో చేసిన మాట వాస్తవం కాదా, టీటీడీ ఖజానా ను దారి మళ్లించి కమిషన్లు తీసుకున్నది వాస్తవం కాదా, తిరుపతి కొండపై అసత్య ప్రచారాన్ని ప్రోత్సహించి ఏడుకొండల ను ఐదు కొండలుగా మార్చి కుట్ర చేసింది నిజం కాదా,టీటీడీ ని కూడా ప్రైవేట్ లిమిటెడ్ గా మార్చే చర్యలకు పాల్పడింది నీవు కాదా, అవినీతిపరుడైన హరినాథ్ రెడ్డి అనే వ్యక్తి కోసం టిటిడి పై తప్పుడు ప్రచారాలు చేశారా లేదా, అంటూ ఎమ్మెల్యేకాకర్ల సురేష్ తీవ్రంగా ప్రతిఘటించారు. మత విద్వేషాలు రెచ్చగొడుతూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న భూమన కరుణాకర్ రెడ్డి పై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

## తిరుమలపై అసత్య ప్రచారాలు చేస్తున్నవారిపై కేసులు నమోదు చేయాలి

**అనంతపురము:** వైసీపీ ఐదేళ్ల పాలనలో తిరుమల పవిత్రతను మంటగలిపారని, శ్రీవారి భక్తులు వైసీపీ ప్రభుత్వ పాలనను అసహ్యించుకున్నారని, టీటీడీ గోశాలలో 100 గోవులు మృతి చెందాయని భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేసి టీటీడీ పవిత్రతను మళ్ళీ దెబ్బతీయాలనే ప్రయత్నం చేయడం శ్రీవారి భక్తులను అవమానించడమే అవుతుందని అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పత్రికా సమావేశంలో పేర్కొన్నారు. అనంతపురము జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మీడియా ఇంచార్జ్ కూచి హరి, ఏపి కురుబ రాష్ట్ర సాధికార సభ్యులు కురుబ నారాయణస్వామి లతో కలిసి మాట్లాడుతూ శ్రీవారిని అడ్డుపెట్టుకుని టీటీడీని అడ్డగోలుగా దోచుకుని, శ్రీవారి సంపదను కొల్లగొట్టి, రోజుకు వందలాది టిక్కెట్లను అమ్ముకుని, ఎర్రచందనం కూడా స్మగ్లింగ్ చేసిన భూమన కరుణాకర్ రెడ్డి నేడు హిందూధర్మం, సనాతనధర్మం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భ్రష్టు పట్టించి, ఏటీఎంలా వాడుకొని, చివరకు భక్తులు పరమ పవిత్రంగా భావించే లడ్డు తయారీలో కూడా కల్తీ నెయ్యి నెయ్యిని వాడి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇవన్నీ మెరుగు పరిచింది. భూమనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తిరుమలలో సర్వదర్శనం చేసుకొని బయటకు వచ్చిన భక్తులను అడిగితే ఎవరి పాలనలో తిరుమల ఎలా ఉందో తోటి భక్తులే ఆయనకు బుద్ధి చెపుతారు వైసీపీ వాళ్లు టీటీడీపై చేస్తున్న ఆరోపణలు, అసత్య ప్రచారాలను భక్తులెవరూ నమ్మవద్దని, వైసీపీ నేతలు చెప్పిన విధంగా టీటీడీలో ఎప్పటికీ జరగవన్నారు. ముఖ్యంగా తిరుమల పవిత్రతపై అసత్య ప్రచారాలు చేస్తున్నంటువంటి వైసీపీ నాయకులపై పోలీసులు కేసులు పెట్టి విచారణ చేయాలని కోరుతున్నామన్నారు.

## టీటీడీని మింగేసిన అన్యమతస్తుడు కరుణాకర్‌రెడ్డి : కర్నూలు టీడీపీ నేతల ధ్వజం

**కర్నూలు, (చైతన్యరథం):** తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్లుగా పదవిని పొందిన అన్యమతస్తులు భూమన కర్ణాకరరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఒకటో రెండో గోవులు మరణిస్తే వాటికి కారణం తెలుగుదేశం పార్టీ వారంటూ తప్పుడు ఆరోపణలు చేయడం వెనుక జగన్ రెడ్డి కుట్ర ఉందని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ నాయకులు ఆరోపించారు. శనివారం జిల్లా పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకేపోగు ప్రభాకర్, వై. నాగేశ్వరరావుయాదవ్ కరణాకర్‌రెడ్డ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మీడియాతో మాట్లాడుతూ మాట్లాడుతూ గతంలో 151 సీట్లతో ప్రజలు గెలిపించి అధికారాన్ని అప్పగిస్తే ప్రజాకంటక పాలననందించిన వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసినా సిగ్గూ, ఎగ్గూ లేకుండా ఏ పనిలేక తెలుగుదేశంపార్టీపై తప్పుడు ప్రచారానికి పూనుకుంటున్నారన్నారు. గతంలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి 7 కొండలు కాదనీ కారుకూతలు కూసిన రాజశేఖరరెడ్డి గాలిలో కలిసిపోయారనీ, లడ్డూ ప్రసాదంలో కల్తీకి కారకులైనందువల్లనే జగన్ ఇంటికి పరిమితమై మతిచెలించి పిచ్చిమాటలు మాట్లాడుతున్నారని అన్నారు. పోలీస్ వారిని గుడ్డలూడదీస్తానంటారు. తంతె ఎక్కడబడతారో అంటారు. చంద్రబాబునాయుడు తప్పు చేసిన పార్టీ వారిని సస్పెండ్ చేయడమేకాక అరెస్టుచేయించారు. రెండు పార్టీలకు ఉన్న తేడా అని గుర్తుంచుకోవాలన్నారు.



## కరుణాకరరెడ్డి కుట్రను తిప్పి కొట్టాల్సిందే: ఆర్ శ్రీనివాసులు రెడ్డి

**కడప, (చైతన్యరథం):** కోటి మంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్ర చేస్తున్నారని టీడీపీ కడప అధ్యక్షుడు, పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డి ధ్వజమెత్తారు.టిటిడి గో మరణాలపై భూముల కరుణాకర్ రెడ్డి అసత్య ప్రచారం మాత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేస్తున్నారన్నారు. కరుణాకర్ రెడ్డి నాస్తికుడిని అని స్వయంగా ప్రకటించుకున్న విషయం వాస్తవమన్నారు. కరుణాకర్ రెడ్డి టిడిపి చైర్మనగా పనిచేసిన సమయంలో ప్లాస్మా టీవీ కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టికెట్లు అమ్ముకోవడం డాలర్లు మాయం చేయడం వంటి దృశ్యాలకు పాల్పడలేదా అంటూ ప్రశ్నించారు కోవిడ్ సమయంలో స్వామివారి ప్రసాదాలను కూడా దారి మళ్లించి అపచారాలకు పాల్పడిన చరిత్ర మీదన్నారు. తిరుపతి కొండపై అసత్య ప్రచారాన్ని ప్రోత్సహించింది, ఏడుకొండలను ఐదు కొండలుగా మార్చి కుట్ర చేసింది టీటీడీని కూడా ప్రైవేట్ లిమిటెడ్ గా మార్చే చర్యలకు పాల్పడింది మీరు కాదా అని ప్రశ్నించారు.



# గవర్నర్ ఆమోదం లేకుండా అమల్లోకి చట్టాలు

- పెండింగ్ బిల్లులు..చట్టాలుగా నోటిఫై
- గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన తమిళనాడు ప్రభుత్వం
- రాజ్యాంగ చరిత్రలోనే ఇది తొలిసారి



చెన్నై: దేశ చరిత్రలోనే లేని విధంగా తమిళనాడు ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గవర్నర్ వద్ద పెండింగ్ బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇటీవల కీలక తీర్పు ఇచ్చిన వేళ.. రాజ్యాంగ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండానే తమిళనాడు ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు శనివారం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవికి పంపగా ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వాటిని తనవద్దే ఉంచేసుకుంటున్నారని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తూ 2023లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బిల్లులకు ఆమోదం తెలపకపోవటమే కాకుండా, పునఃపరిశీలించాలని సూచిస్తూ వెనక్కి కూడా పంపడం లేదని ఫిర్యాదు చేసింది. రాష్ట్ర శాసనసభ రెండోసారి ఆమోదించిన బిల్లుల విషయంలోను ఆయన తీరు మారలేదంటూ పిటిషన్లో పేర్కొంది ఈ వ్యవహారంపై ఇటీవల సుప్రీం తీర్పు వెలువరించింది.

**రాష్ట్రపతికి నిర్దిష్ట కాలపరిమితి**

415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచారు. రాష్ట గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసనం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుపోతే రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సుచించింది.

**ఆ అధికారం గవర్నర్లకు లేదు**

రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. గవర్నర్ 10 బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేసి పెట్టడం న్యాయ సమ్మతం కాని ఏకపక్ష చర్య. అందుకే ఆ చర్యను తోసిపుచ్చుతున్నామని ధర్మాసనం పేర్కొంది. పెండింగులో పెట్టిన పది బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టే భావించాలని స్పష్టంచేసింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకోవడానికి గడువును నిర్దేశిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేయడం ఇదే ప్రథమం. ఒకవేళ మంత్రిమండలి సలహా లేకుండా బిల్లు ఆమోదాన్ని నిలిపి ఉంచాలని గవర్నర్ భావించిన పక్షంలో మూడు నెలల్లోగా అలాంటి బిల్లును శాసనసభకు తిరిగి పంపాలని సూచించింది. మంత్రి మండలి సలహా మేరకు తప్పనిసరిగా పనిచేయడం తప్ప గవర్నర్‌కు విచక్షణాధికారాలేవీ లేవని, రాజ్యాంగంలోని 200వ అధికరణం కూడా ఇదే విషయాన్ని స్పష్టంచేస్తోందని తెలిపింది. రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేసి ఉంచే అధికారం గవర్నరుకు లేదంది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.

కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేయడం రాజ్యంగ చరిత్రలో ఇదే మొదటిసారి.

## ఉగ్రదాడులపై నిఘావర్గాల హెచ్చరిక

న్యూఢిల్లీ: దేశంలో ఉగ్రదాడులు జరగవచ్చని నిఘా సంస్థలు హెచ్చరికలు చేశాయి. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడులకు దిగొచ్చని హెచ్చరించాయి. ఈ క్రమంలో రైల్వేశాఖను అప్రమత్తం చేశాయి. డ్రోన్, ఐఈడీతో దాడులు జరగవచ్చని వెల్లడించాయి. నదీమార్గాల్లో తీవ్రవాదులు చొరబడవచ్చని చెప్పాయి. ముంబయి ఉగ్రదాడి కీలక కుట్రదారు తహవ్వుర్ రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకువచ్చి విచారిస్తోన్న తరుణంలో ఈ హెచ్చరికలు రావడం గమనార్హం. 2008 నవంబర్ 26న 10మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా ముంబయికి చేరుకొని.. సీఎస్ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హెూటల్ తదితర ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 29 వరకు మారణహెూమం కొనసాగింది. ఈ ఘటనల్లో 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు. అప్పటి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) చీఫ్ హేమంత్ కర్కరే, ఆర్మీ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే, సీనియర్ పోలీస్ ఇన్స్పెక్టర్ విజయ్ సలాస్కర్లు అమరులయ్యారు. రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా పౌరుడు. 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి.

**నేషనల్ హెరాల్డ్ కేసు..**

## రూ.661 కోట్ల ఆస్తుల స్వాధీనానికి ఈడీ నోటీసులు



న్యూఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు క్రమంలో జప్తు చేసిన రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా నోటీసులు జారీ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శనివారం ప్రకటించింది. ఢిల్లీ, ముంబయి, లక్నోల్లోని ఆస్తులపై ఈ మేరకు నోటీసులను అతికించినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. సంబంధిత ఆస్తులను ఖాళీ చేయాలని, లేదా వాటికి వచ్చే అద్దెలను బదిలీ చేయాలని అందులో పేర్కొంది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది.

నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ సహా కొందరు పార్టీ నేతలు ప్రమోటర్లుగా ఉన్న యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ దానికి యాజమాన్య సంస్థ. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడ్డ రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో యంగ్ ఇండియా'లో ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా 2023 నవంబరులో సంబంధిత స్థిరాస్తులతోపాటు ఏజేఎల్లో ఈక్విటీ షేర్ల రూపంలో ఉన్న యంగ్ ఇండియాకు చెందిన రూ.90.21 కోట్లు జప్తు చేసింది..

ఈ కేసులో సోనియా, రాహుల్ గాంధీలతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే. సీనియర్ నేత పవన్ కుమార్ బన్సల్‌ను ఈడీ ఇప్పటికే విచారించింది. వారి స్టేట్మెంట్లనూ రికార్డు చేసింది. తాజాగా సంబంధిత స్థిరాస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసింది.

# భారత్ స్నేహితులకు స్వాగతం..

*- ఎక్స్‌లో చైనా రాయబారి పోస్ట్ - 85 వీసాలు జారీ చేశామని వెల్లడి*



న్యూఢిల్లీ: సరిహద్దు విషయంలో భారత్–చైనా మధ్య ఎప్పుడూ ఉద్రిక్త వాతావరణమే కనిపిస్తుంటుంది. అయితే ఇటీవల ఆ వైఖరిలో మార్పు వస్తున్నట్లు స్పష్టమవుతోంది. భారత్‌కు చైనా స్నేహహస్తాన్ని చాస్తోంది. ఈ క్రమంలోనే విదేశీ పర్యటకులను ఆకట్టుకునేలా.. మరీ ముఖ్యంగా తమ దేశంలో భారతపౌరుల ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా చర్యలు తీసుకుంటోంది. దానిలో భాగంగా ఏప్రిల్ 9 వరకు 85 వేల వీసాలు జారీ చేసింది. ఈ మేరకు మనదేశంలోని చైనా రాయబారి జు ఫీహాంగ్ వెల్లడించారు. భారత్‌లోని చైనా ఎంబసీ, కాన్సులేట్లు ఈ ఏడాది ఏప్రిల్ 9 వరకు భారతీయులకు 85 వేలకు పైగా వీసాలు జారీ చేశాయి. చైనాను సందర్శించడానికి మరింతమంది భారత స్నేహితులకు స్వాగతం. సురక్షిత, స్నేహపూర్వక, స్ఫూర్తివంతమైన చైనాను అన్వేషించండ.. ఎక్స్ వేదికగా ఫీహాంగ్ పోస్టు పెట్టారు. మార్చిలో కూడా ఆయన ఈ తరహా పోస్టు చేశారు. అప్పటికే 50వేల వీసాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో వీసా ధరలపై తగ్గింపును చైనా మరో ఏడాది పొడిగించిన సంగతి తెలిసిందే. 2025 డిసెంబరు 31 వరకు వీసా ఫీజుల తగ్గింపు కొనసాగుతుందని వెల్లడించింది. చైనాను సందర్శించే విదేశీయుల ప్రయాణ విధానాలను క్రమబద్ధీకరించడం కోసం ఈ చర్యలు చేపట్టామని దౌత్య కార్యాలయం అప్పట్లో వెల్లడించింది. గతేడాది ఈ వీసా ధరలను తగ్గించారు. అప్పటినుంచి సింగిల్ ఎంట్రీ వీసాలకు రూ.2,900, డబుల్ ఎంట్రీ వీసాలకు రూ.4,400 వసూలుచేస్తున్నారు. ఆరు నెలల గడువు ఉండే మల్టిపుల్ ఎంట్రీ వీసాకు రూ.5900, సంవత్సరం, అంతకంటే పైబడి గడువు ఉండే మల్టీ ఎంట్రీ వీసా రూ.8,800 చెల్లించాల్సి ఉంటుంది.

గత అక్టోబర్ నుంచి చైనా నుంచి సానుకూల వైఖరి కనిపిస్తోంది. వాస్తవాధీన రేఖ (ఎల్ఓసీ) వెంబడి ఉద్రిక్తతలను తగ్గించుకోవడం కోసం భారత్, చైనా ఆ నెలలోనే కీలక గస్తీ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. దీని ప్రకారం.. ఇక ఎల్ఏసీ వెంబడి 2020 నాటి యథాస్థితి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఇటీవల భారత ఆర్థిక వృద్ధి అమోఘం అంటూ చైనా కాన్సుల్ జనరల్ జువీ కొనియాడిన సంగతి తెలిసిందే. హిందీ చినీ బాయ్ బాయ్ అంటూ భారత్ సాధించిన విజయాలను ప్రస్తావించారు. ఇక అమెరికా ప్రతీకార సుంకాల వేళ భారత్‌కు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ స్నేహహస్తం చాచారు. భారత్‌లో కలిసి ఉమ్మడి భవిష్యత్తు లక్ష్యంగా పనిచేసే సమాజాన్ని నిర్మించాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

**వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా..**

# పశ్చిమబెంగాల్లో హింసాత్మక నిరసనలు

కోల్‌కతా: వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్లో నిరసనలు కొనసాగుతున్నాయి. శనివారం మాల్డా, ముర్షీదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి.. రోడ్లను. దిగ్బంధించారు. వారిని ఆపడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై వారు రాళ్లతో దాడులు చేయగా హింసాత్మక పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా తలెత్తిన హింసాకాండలో ముగ్గురు మృతి చెందారు. వీరిలో ఇద్దరిని తండ్రీకొడుకులుగా గుర్తించారు. జఫ్రాబాద్‌లోని తమ ఇంట్లో కత్తిపోట్లతో ఈ ఇద్దరూ చనిపోవడాన్ని గుర్తించినట్టు పోలీసు అధికారి ఒకరు తెలిపారు. దుండగులు ఇంటిని లూటీ చేసి అక్కడి నుంచి అక్కడి నుంచి పారిపోతూ కత్తులతో తండ్రీకొడుకులపై దాడి చేశారని, కత్తిపోట్లతో తండ్రీకొడుకులు ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారని పోలీసు అధికారి తెలిపారు. 110 మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన హింసాత్మక ఘటనల్లో 10 మందికి పైగా పోలీసులు గాయపడ్డారు. హింసాత్మక చర్యలు నెలకొంటున్న నేపథ్యంలో ముర్షిదాబాద్ జిల్లాలో పలు నిషేధాజ్ఞలు విధించామని.. ఇంటర్నెట్ సేవలు నిలిపివేశామని అధికారులు తెలిపారు. శాంతిభద్రతలను పునరుద్ధరించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్న వదంతులను పట్టించుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఘర్షణ సమయంలో ఆందోళనకారులపై జరిపిన కాల్పుల్లో గాయపడిన 10మంది పోలీసులు.. ఓ యువకుడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

**ప్రశాంతతను పాటించండి: సీఎం మమత**

ముర్షీదాబాద్ జిల్లాలో వక్ఫ్ నిరసనలు హింసాత్మకంగా మారడంతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారంనాడు తీవ్రంగా స్పందించారు. వక్ఫ్ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేసేది లేదని మరోసారి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి చాలా స్పష్టంగా ఉన్నప్పుడు అల్లర్లు ఎందుకని ప్రశ్నించారు. అల్లర్లను రెచ్చగొట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని మాతాల వారు సంయమనం పాటించాలని, శాంతిని పాదుకొలపాలని పిలుపునిచ్చారు.

**మమత ప్రభుత్వం విఫలం: భాజపా**

పరిస్థితిని అదుపు చేయడంలో మమత ప్రభుత్వం విఫలమయ్యిందని బీజేపీ విమర్శలు గుప్పించింది. అవసరమయితే కేంద్రం సహాయం తీసుకోవాలని సూచించింది. ఇది నిరసన చర్యగా కనిపించట్లేదని.. సమాజంలోని ఇతర వర్గాల్లో గందరగోళాన్ని వ్యాప్తి చేయడానికి దుష్టశక్తులు చేస్తున్న ప్రయత్నాలని మండిపడింది.




# చైనాలో భీకర గాలులు

భీకర గాలులు చైనాను వణికిస్తున్నాయి. ఇసుక తుపాను బీభత్సం సృష్టిస్తోంది. భారీ గాలులతో రాజధాని బీజింగ్‌లో చెట్లు నేలకొరిగాయి. ఈ నేపథ్యంలో చైనా ప్రభుత్వం అప్రమత్తమైంది. దాదాపు 693 విమాన సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేసింది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో బీజింగ్, డాక్సింగ్‌లో మధ్యాహ్నం వరకు వందలాది విమాన, రైల్వే సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చింది. అధికారులు పార్కులు తాత్కాలికంగా మూసేశారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో... 75 ఏళ్లలో ఎన్నడూలేని శక్తివంతమైన గాలులు వీచినట్లు కథనాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా దేశ ఉత్తర, తీరప్రాంతాల్లో ప్రమాదకర వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్నట్టు నిపుణులు హెచ్చరించారు. ఈ గాలుల ప్రభావంతో ఫుట్బాల్ మ్యాచ్లు, ఇతర ముఖ్య కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే దేశ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు వెళ్లకూడదని.. జాగ్రత్తగా ఉండాలని కోరింది.

# ఒక్క ఐడియాకు రూ.25కోట్లు

## - క్లీన్ మూన్ కోసం నాసా ఆఫర్




చంద్రుడిపై చెత్తను తొలగించే ఐడియా చెప్తే మూడు మిలియన్ డాలర్ల నజరానా ఇస్తామంటోంది నాసా. వివరాల్లోకి వెళ్తే.. చంద్రుడిపై దాగిఉన్న పలు విషయాలను తెలుసుకునేందుకు చాలా దేశాలు ఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాయి. దాదాపు 50 సంవత్సరాలుగా అమెరికా అంతరిక్ష సంస్థ నాసా జాబిల్లిపైకి వ్యోమగాములను పంపుతోంది. దీంతో అక్కడ మానవ వ్యర్థాలు కుప్పగా పెరిగిపోయింది. ఈ నేపథ్యంలోనే నాసా ఓ ఆఫర్‌ను ప్రకటించింది. వాటిని తొలగించేలా లేదా రీసైక్లింగ్ చేసేలా వినూత్న పరిష్కారం చెబితే 3 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.25 కోట్లు) నజరానా అందిస్తామని తెలిపింది. నాసా 1969నుంచి 1972 మధ్యకాలంలో ఆపోలో మిషన్ ద్వారా వ్యోమగాములను చంద్రుడిపై పరిశోధనల కోసం పంపించింది. ఆరుసార్లు విజయవంతంగా మిషన్ల ల్యాండింగ్స్ జరిగాయి. వ్యోమగాములు పరిశోధన కోసం జాబిల్లినుంచి కొంత నమూనా తీసుకువచ్చాయి. అయితే.. లూనార్ మాడ్యూల్లో నిల్వవుంచే స్థల పరిమితిని దృష్టిలో ఉంచుకున్న వ్యోమగాములు అనవసరమైన వస్తువులను బయటకు విసిరేసి వచ్చారని నాసా తాజాగా తెలిపింది. వీటిలో మానవ వ్యర్థాలే అధిక మొత్తంలో ఉన్నట్టు వెల్లడించింది. వీటిని చిన్నచిన్న బ్యాగుల్లో ఉంచి జాబిల్లిపై పడేసి వచ్చారని తెలిపింది. ఇలా మొత్తం 96 సంచుల వ్యర్థాలు చంద్రుడిపై ఉన్నాయి. వాటిని అక్కడినుంచి తొలగించాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకున్న నాసా ఈ ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. లూనార్ సైకిల్ ఛాలెంజ్ పేరిట దీన్ని ప్రారంభించింది. వ్యర్థాలను నీరు, శక్తి, ఎరువుగా మార్చేందుకు ఐడియాలు ఇవ్వాలంటూ ఆహ్వానం పలికింది. ఈ ఛాలెంజ్లో గెలిచిన వారికి 3 మిలియన్ డాలర్లు అందజేస్తామని ప్రకటించింది.

చంద్రుడిపైనే కాక అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములు తాము ఉపయోగించిన వస్తువులను రీసైక్లింగ్ ద్వారా మళ్లీ వినియోగిస్తుంటారు. అక్కడ ఉండే మానవ సంబంధింత వ్యర్థాలను నిర్మూలించాలన్నా, తిరిగి భూమిపైకి తీసుకురావాలన్నా సవాళ్లతో కూడుకున్న అంశం. ఈ కోణంలోనూ ఆలోచించిన నాసా తాజాగా ప్రకటన చేసింది. భవిష్యత్తులో చందమామ పైకి మానవులను తీసుకెళ్లడం.. అక్కడ వారి జీవన విధానాన్ని మెరుగుపరచడంలో ఇప్పుడు ఇచ్చే ఐడియా ఎంతో కీలకమవ్వనున్నట్లు తెలుస్తోంది.

# పపువాలో భూకంపం

## - రిక్టర్ స్కేల్‌పై 6.2 తీవ్రతగా నమోదు



పపువా న్యూగినియాలో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.2గా నమోదైంది. శనివారం కోకోపో పట్టణానికి 115 కి.మీ. దూరంలో ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే పేర్కొంది. దాదాపు ఒక నిమిషం పాటు భూమి కంపించిందని స్థానికంగా ఉన్న ఒక రిసార్ట్ నిర్వాహకుడు తెలిపారు. అయితే, తాజా భూకంపం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. పపువా న్యూ గినియాలో భూకంపాలు సర్వసాధారణమే. అయినప్పటికీ ఈ ప్రకృతి విపత్తు కారణంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇక, ఇటీవల మయన్మార్, థాయ్లాండ్లలో 7.7 తీవ్రతతో భారీ భూకంపం వచ్చిన సంగతి తెలిసిందే. దీని కారణంగా ఒక్క మయన్మార్‌లోనే మూడువేల మందికి పైగా చనిపోయారు. వేల సంఖ్యలో గాయపడగా పలువురు గల్లంతయ్యారు.

# న్యూక్లియర్ డీల్‌పై పరోక్ష చర్చల దిశగా అమెరికా, ఇరాన్





అణు ఒప్పందంపై ఇరాన్‌తో చర్చలకు తాను సిద్ధంగా ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశారు. ఈమేరకు ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనికి ట్రంప్ లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో న్యూక్లియర్ డీల్‌పై పరోక్ష చర్చల దిశగా ఇరాన్, యూఎస్ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ తన అణు కార్యక్రమంపై అమెరికాతో న్యాయమైన ఒప్పందం చేసుకోవడానికి ఎదురుచూస్తోందని.. ఖమేనీ సన్నిహితుడు అలీ షమ్లానీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. కెమెరాల ముందు మాట్లాడుతూ, అందరికీ ప్రదర్శనలు ఇవ్వడానికి బదులు టెహ్రాన్ నిజమైన, న్యాయమైన ఒప్పందాన్ని కోరుతోందని అన్నారు. ఇందుకు ముఖ్యమైన ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అమెరికాతో పరోక్ష చర్చల కోసం మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ఇరాన్ తమ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చిని ఒమనకు పంపుతున్నట్లు షమ్లానీ వెల్లడించారు. ఈ విషయంలో వాషింగ్టన్ అసంబద్ధమైన డిమాండ్లను, సమస్యలు లేవనెత్తకుండా అనుకూలంగా వ్యవహరిస్తే.. అగ్రరాజ్యంతో కొత్త అణుఒప్పందాన్ని కుదుర్చుకునే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. టెహ్రాన్ అణు కార్యక్రమంపై ఒప్పందం కుదుర్చుకునే లక్ష్యంతో ఇరాన్, అమెరికా శనివారం ఒమన్‌లో దౌత్యపరమైన చర్చలు జరపనున్నాయి. ఈ చర్చలకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి, అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ నాయకత్వం వహించనున్నారు. ఈనేపథ్యంలో అలీ షమ్లానీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

అణు ఒప్పందం విషయంలో ఇరాన్ తమతో ప్రత్యక్ష చర్చలకు రావాలని అమెరికా కోరుతుండగా.. పరోక్ష చర్చలైతేనే తాము ముందుకువస్తామని ఖమేనీ స్పష్టంచేశారు. అయితే ఈ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై సైనిక చర్యలు తీసుకోవాల్సి వస్తోందని ట్రంప్ హెచ్చరించారు. ఇక, ఇరాన్ గతంలో అణు ఒప్పందం చేసుకున్న అమెరికా.. 2018లో ట్రంప్ హయాంలోనే దానినుంచి వైదొలిగిన విషయం తెలిసిందే.



వంద, రెండొందల జంటలు సామూహికంగా వివాహ బంధంలోకి అడుగుపెట్టడం అక్కడక్కడా జరిగే విషయమే. అయితే, ఒకేసారి ఐదువేల జంటలు పెళ్లితో కొత్త జీవితంలోకి అడుగుపెట్టడం ఎప్పుడైనా చూశారా? దక్షిణ కొరియాలోని యూనిఫికేషన్ చర్చిలో ఐదువేల జంటలకు ఒకేసారి వివాహం జరిపించారు. ఈ భారీ సామూహిక వివాహ ఘట్టం అట్టహాసంగా జరిగింది. వేడుకకు భారీ సంఖ్యలో బంధువులు హాజరై వధూవరులను దీవించారు.

# చైనా ఇంజనీర్ల అద్భుతం!



గాజు వంతెనలు, భారీ నిర్మాణాలతో ప్రపంచం దృష్టిని ఆకర్షించే చైనా మరోసారి ఇంజినీరింగ్ అద్భుతం చేసింది. ఓ భారీ లోయపై రెండు మైళ్ల పొడవుతో వంతెనను నిర్మించింది. ఈఫిల్ టవర్‌కంటే ఎత్తులో ఉండే ఈ కట్టడం.. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన బ్రిడ్జ్‌గా నిలవనుంది. ఈ వంతెన నిర్మాణంతో గంటపట్టే ప్రయాణాన్ని నిమిషంలోనే పూర్తి చేయొచ్చని అధికారులు చెబుతున్నారు. గుయ్ ప్రాంతంలోని బీపన్ నదిపై 2050 అడుగుల ఎత్తులో ఈ హువాజియాంగ్ గ్రాండ్ కెన్యాన్ బ్రిడ్జిని నిర్మించారు.

2022లో దీని నిర్మాణాన్ని ప్రారంభించగా.. కేవలం మూడేళ్లలోపే పూర్తి చేయడం విశేషం. ఈ ప్రాజెక్ట్ కోసం 280 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.2400 కోట్లు) ఖర్చు పెట్టారట. ఈఫిల్ టవర్‌కంటే 200 మీటర్ల ఎత్తు మూడు రెట్ల బరువుతో దీన్ని నిర్మించారు. ప్రస్తుతం ఈ వంతెన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి. ఈ ఏడాది జూన్‌లో వంతెనను ప్రారంభించనున్నారు. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో రాకపోకలకు లోయచుట్టూ తిరిగి అవతలి వైపునకు చేరుకునేందుకు గంట సమయం పట్టేది. ఇప్పుడు బ్రిడ్జపైనుంచి కేవలం నిమిషం వ్యవధిలో అవతలి వైపునకు వెళ్లొచ్చని చైనీస్ అధికారులు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యంతోపాటు పర్యటక ప్రాంతంగానూ ఈ వంతెన నిలవనుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. చైనాలో ఇలాంటి భారీ వంతెన నిర్మాణాలు అనేకం ఉన్నాయి. ప్రపంచంలోనే 100 అత్యంత ఎత్తయిన వంతెనల్లో దాదాపు సగం ఈ దేశంలోనే ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## 55 బంతుల్లో 141.. అభిషేక్ శర్మ విధ్వంసం

# సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం



**- నాలుగు పరాజయాల తరువాత అదిరిపోయే విజయం**

**- 245 పరుగుల భారీ స్కోరు చేసినా పంజాబ్‌కు తప్పని ఓటమి**

హైదరాబాద్: ఐపీఎల్ 2025 సీజన్‌లో పరాజయాల పరంపరకు సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ విజయంతో ముగింపు పలికింది. కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 246 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించింది. వరుసగా 4 పరాజయాల తర్వాత తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ దుమ్మురేపింది. శనివారం ఉప్పల్ వేదికగా జరిగిన హైస్కోరింగ్ గేమ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 8 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్‌ను ఓడించింది. అభిషేక్ శర్మ(55 బంతుల్లో 14 ఫోర్లు, 10 సిక్స్‌లతో 141) విధ్వంసకర శతకంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సెంచరీని అభిషేక్ శర్మ తనదైన శైలిలో సెలెబ్రేట్ చేసుకున్నాడు. హెల్మెట్‌లో నుంచి ఓ పేపర్ తీసి.. అందరికి చూపిస్తూ సంతోషం వ్యక్తం చేశాడు. ఆ పేపర్‌పై This one is for Orange army (ఈ సెంచరీ ఆరెంజ్ ఆర్మీ కోసం)'అని రాసి ఉంది. ప్రస్తుతం ఈ సెలెబ్రేషన్స్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. 'రాసి పెట్టుకొని మరి కొట్టాడు సామీ'అని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 245 పరుగుల భారీ స్కోర్ చేసింది. ప్రభ్‌సిమ్రాన్ సింగ్(23 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 42), ప్రియాన్ష్ ఆర్య(13 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 36) రాణించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో హర్షల్ పటేల్(4/42) నాలుగు వికెట్లు తీయగా.. ఇషాన్ మలింగా(2/45) రెండు వికెట్లు పడగొట్టాడు.

అనంతరం సన్‌రైజర్స్ హైదరాబాద్ 18.3 ఓవర్లలో 2 వికెట్లకు 247 పరుగులు చేసి గెలుపొందింది. అభిషేక్ శర్మతో పాటు ట్రావిస్ హెడ్(37 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 66) హాఫ్ సెంచరీతో రాణించాడు. హెన్రీచ్ క్లాసెన్(14 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్ చెరో వికెట్ తీసారు.

# కొనసాగిన లక్నో జోరు!

*గుజరాత్‌పై 6 వికెట్లతో గెలుపు - రాణించిన మార్‌క్రమ్, పూరన్*



లక్నో: ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జోరు కొనసాగుతోంది. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఆ జట్టు విజయం సాధించింది. గుజరాత్ టైటాన్స్‌తో శనివారం జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన లక్నో 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో మహమ్మద్ సిరాజ్(0/50) పేలవ బౌలింగ్‌తో పాటు మిడిలార్డర్ బ్యాటింగ్ వైఫల్యం గుజరాత్ టైటాన్స్ పతనాన్ని శాసించింది. దాంతో నాలుగు వరుస విజయాల తర్వాత గుజరాత్ టైటాన్స్ ఓటమిపాలైంది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 180 పరుగులు చేసింది. సాయి సుదర్శన్ (37 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 56), శుభ్‌మన్ గిల్ (38 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 60)హాఫ్ సెంచరీలతో రాణించారు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లలో శార్దూల్ ఠాకూర్(2/34), రవి బిష్ణోయ్(2/36) రెండేసి వికెట్లు పడగొట్టారు. దిగ్వేష్ రతి, ఆవేశ్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు.

అనంతరం లక్నో సూపర్ జెయింట్స్ 19.3 ఓవర్లలో 4 వికెట్లకు 186 పరుగులు చేసి గెలుపొందింది. నికోలస్ పూరన్(34 బంతుల్లో ఫోర్, 7 సిక్స్‌లతో 61), ఎయిడెన్ మార్క్‌రమ్(31 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 58) హాఫ్ సెంచరీలతో రాణించారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(2/26) రెండు వికెట్లు తీయగా.. రషీద్ ఖాన్ ఓ వికెట్ పడగొట్టాడు.

**మార్క్‌రమ్, పూరన్ విధ్వంసం..**

లక్ష్యఛేధనలో లక్నో సూపర్ జెయింట్స్‌కు శుభారంభం దక్కింది. ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్, రిషభ్ పంత్(21) లక్నో ఇన్నింగ్స్‌ను దూకుడుగా ప్రారంభించారు. బౌండరీలతో గుజరాత్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా సిరాజ్ బౌలింగ్‌ను చితక్కొట్టారు. సిరాజ్ వేసిన తొలి ఓవర్‌లో రిషభ్ పంత్ ఇచ్చిన క్యాచ్‌ను జోస్ బట్లర్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో అతను చెలరేగాడు. దాంతో పవర్ ప్లేలో లక్నో వికెట్ నష్టపోకుండా 61 పరుగులు చేసింది. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు. రిషభ్ పంత్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. తరువాత క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్ తనదైన బ్యాటింగ్‌తో చెలరేగాడు. భారీ సిక్సర్లతో గుజరాత్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు.

**ఉత్కంఠగా మారినా..**

సాయి కిషోర్ బౌలింగ్‌లో బౌండరీతో పాటు సింగిల్ తీసి మార్క్‌రమ్ 26 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు నికోలస్ పూరన్ వరుసగా సిక్స్‌లు బాదాడు. మార్క్‌రమ్‌ను ప్రసిధ్ కృష్ణ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 58 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. మార్క్‌రమ్ వెనుదిరిగినా పూరన్ తన జోరును కొనసాగించాడు. సిరాజ్ బౌలింగ్‌లో బౌండరీ బాది 22 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దూకుడుగా ఆడుతున్న పూరన్‌ను రషీద్ ఖాన్ పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన మిల్లర్, బదోని బౌండరీలు కొట్టేందుకు ఇబ్బంది పడటంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. సుందర్ బౌలింగ్‌లో మిల్లర్‌ను రనౌట్ చేసే అవకాశాన్ని జోస్ బట్లర్ చేజార్చాడు. 19వ ఓవర్‌లో మిల్లర్‌ను ఔట్ చేసిన సుందర్ 3 పరుగులే ఇచ్చాడు. దాంతో ఆఖరి ఓవర్‌లో లక్నో విజయానికి 6 పరుగులు అవసరమయ్యాయి. సాయి కిషోర్ బౌలింగ్‌లో బదోని 4, 6 బాది విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

**చెలరేగిన గిల్, సాయి..**

అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్‌కు ఓపెనర్లు సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తమదైన క్లాస్ బ్యాటింగ్‌తో పరుగులు రాబట్టారు. దాంతో పవర్ ప్లేలో గుజరాత్ వికెట్ నష్టపోకుండా 54 పరుగులు చేసింది. పవర్ ప్లే అనంతరం దూకుడుగా ఆడిన ఈ జోడీ.. లక్నో బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. రవి బిష్ణోయ్, మార్క్‌రమ్‌ల బౌలింగ్‌ను చితక్కొట్టింది. దిగ్వేష్ రాథీ కాస్త కట్టుదిట్టంగా వేసాడు. అతని బౌలింగ్‌లోనే క్విక్ సింగిల్ తీసి గిల్ 31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దిగ్వేష్ రాథీ వేసిన మరుసటి ఓవర్‌లో సాయి సుదర్శన్ ఇచ్చిన క్యాచ్‌ను అబ్దుల్ సమద్ నేలపాలు చేశాడు. అదే ఓవర్ ఆఖరి బంతిని స్వీప్ షాట్‌తో షార్ట్‌ఫైన్ లెగ్ దిశగా బౌండరీ తరలించిన సాయి 32 బంతుల్లో అర్ధ శతకాన్ని అందుకున్నాడు. సాయి సుదర్శన్‌కు ఇది 10వ ఐపీఎల్ హాఫ్ సెంచరీ. ఈ సీజన్‌లో మూడోది. 120 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని ఆవేశ్ ఖాన్ విడదీసాడు. క్యాచ్ ఔట్‌గా శుభ్‌మన్ గిల్‌ను పెవిలియన్ చేర్చాడు. రవి బిష్ణోయ్ వేసిన మరుసటి ఓవర్‌లో సాయి సుదర్శన్ కూడా వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన వాషింగ్టన్ సుందర్(2), జోస్ బట్లర్(16), రాహుల్ తెవాటియా(0) నిరాశపర్చగా.. షెర్ఫెన్ రూథర్‌ఫోర్డ్(22)తీవ్రంగా తడబడ్డాడు. 200 పరుగులు చేస్తుందనుకున్న గుజరాత్ మిడిఆర్డర్ వైఫల్యంతో 180 పరుగులకే పరిమితమైంది.

**అగ్రస్థానం గల్లంతు..**

ఈ ఓటమితో గుజరాత్ టైటాన్స్ తన అగ్రస్థానాన్ని కోల్పోయింది. 6 మ్యాచ్‌ల్లో 4 విజయాలు 2 ఓటములతో రెండో స్థానానికి పడిపోయింది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ 6 మ్యాచ్‌లు.. 4 విజయాలు, 2 ఓటములతో మూడో స్థానానికి చేరింది. ఢిల్లీ క్యాపిటల్స్ 4 మ్యాచ్‌లకు 4 గెలిచి అగ్రస్థానంలో కొనసాగుతోంది. కేకేఆర్, ఆర్‌సీబీ, పంజాబ్ కింగ్స్ నాలుగు, ఐదు, ఆరు స్థానాల్లో కొనసాగుతున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆఖరి స్థానంలో కొనసాగుతోంది.

**గుజరాత్ తరపున గిల్ 2000 పరుగులు**

గుజరాత్ టైటాన్స్ జట్టు తరపున ఐపీఎల్‌లో 2000 పరుగులు పూర్తి చేసిన మొదటి ఆటగాడిగా శుభ్‌మన్ గిల్‌నిలిచాడు. లక్నోలోని ఏక్నా స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్ లో గిల్ ఈ ఘనతను సాధించాడు. ఈ మ్యాచ్ కు ముందు ఈ రికార్డును సాధించడానికి శుభ్‌మన్ గిల్‌కు 53 పరుగులు అవసరం. లక్నోలో జరిగిన ఈ మ్యాచ్ లో 11వ ఓవర్ ఐదో బంతికి సింగిల్ తీయడం ద్వారా శుభ్‌మన్ గిల్ 2000 పరుగులు పూర్తి చేశాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో శుభ్‌మన్ గిల్ గుజరాత్ టైటాన్స్ జట్టు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. జట్టు కెప్టెన్‌గా తన మొదటి సీజన్‌లో 12 మ్యాచ్‌ల్లో మొత్తం



426 పరుగులు చేశాడు కానీ గుజరాత్ జట్టును ప్లే ఆఫ్స్ కు చేర్చడంలో విజయం సాధించలేకపోయాడు.


**వరుసగా రెండు అర్ధ సెంచరీలు**

ఈ సీజన్‌లో శుభ్‌మన్ గిల్ రెండో అర్ధశతకం సాధించాడు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై కేవలం 38 బంతుల్లో 60 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన గుజరాత్ టైటాన్స్ నాలుగో లీగ్ మ్యాచ్ లో శుభ్‌మన్ గిల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. గిల్ 43 బంతుల్లో 61 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ 2018లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున తన ఐపీఎల్ కెరీర్‌ను ప్రారంభించాడు. దీని తర్వాత ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ అతడిని రూ.8 కోట్లకు తమ జట్టులోకి చేర్చుకుంది. గుజరాత్ తరపున తన తొలి సీజన్ లో శుభ్‌మన్ గిల్ 16 మ్యాచ్ ల్లో 483 పరుగులు చేసి జట్టును ఛాంపియన్‌గా చేయడంలో కీలక పాత్ర పోషించాడు.

శుభ్‌మన్ గిల్ తర్వాత గుజరాత్ టైటాన్స్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో సాయిసుదర్శన్ ఉన్నాడు. ఈ తమిళనాడు బ్యాటర్ ఇప్పుటివరకు గుజరాత్ టైటాన్స్ జట్టు తరపున 31 మ్యాచ్‌లు ఆడి 1300 కంటే ఎక్కువ పరుగులు చేశాడు.

## 'ఇడియట్' స్టెప్‌తో '..జాతర' ప్రోమో

టాలీవుడ్ మోస్ట్ ఎనర్జిటిక్ సీనియర్ హీరో రవితేజ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రమే "మాస్ జాతర". రవితేజనుంచి ప్రాపర్ మాస్ మసాలా ఎంటర్టైనర్ పడి చాలాకాలమైంది. మరి దానికి సమాధానంగా దర్శకుడు భాను బోగవరపు ప్లాన్ చేసిన సినిమానే "మాస్ జాతర". సాలిడ్ హైప్‌ని సెట్ చేసుకున్న సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ సింగిల్ ప్రోమోని విడుదల చేశారు.
ప్రోమో మాత్రం ఫ్యాన్స్‌ని మళ్లీ పాత రోజుల్లోకి తీసుకెళ్ళిపోయిందనే చెప్పాలి. కొన్నాళ్ల కితమే సినిమాలో బ్లాక్ బస్టర్ హిట్ ఇడియట్ సినిమా సాంగ్ చూపుల్తో గుచ్చి గుచ్చి రీమిక్స్ ఉంటుందని టాక్ వచ్చింది. దీనిని నిజం చేస్తూ మేకర్స్ ప్రోమో వదిలారు. భీమ్స్ మరోసారి తనకి లైఫ్ ఇచ్చిన రవితేజ కోసం మరో సెన్సేషనల్ చార్ట్ బస్టర్‌ని మిక్స్ చేసాడు. ఇక ఈ ఫుల్ సాంగ్‌ని ఏప్రిల్ 14న రిలీజ్ చేస్తున్నట్టుగా మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. ఇక ఈ చిత్రానికి సితార ఎంటెర్టైన్మెంట్స్ అలాగే ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.



## బ్లో అప్



కయాదు లోహర్



## జైలర్ 2: రజనీ బిజీ

సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా నటిస్తున్న అవైటెడ్ చిత్రాల్లో మరో క్రేజీ సీక్వెల్ "జైలర్ 2". దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్‌తో వచ్చిన భారీ హిట్ జైలర్‌కి సీక్వెల్‌గా అనౌన్స్ అయిన సినిమాపై నెక్స్ట్ లెవెల్ హైప్ ఉంది. తలైవర్.. కూలీ కంప్లీట్ చేసి జైలర్‌లో బిజీ అయిపోయాడు.సినిమా ఇపుడు ఫుల్ స్వింగ్‌లో షూటింగ్ జరుపుకుంటుంది. ప్రస్తుతం నెల్సన్ క్రేజీ కామెడీ సీన్స్ తెరకెక్కిస్తున్నాడట. రజినీకాంత్ ఫ్యామిలీ సీన్స్ తన మనవడు, రమ్యకృష్ణలపై సన్నివేశాలు ప్రస్తుతం నడుస్తున్నాయి. మరి ఈ సినిమాలో ఫన్ ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే సన్ పిక్చర్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

## నో సమ్మర్ వెకేషన్



టాలీవుడ్ స్టార్ హీరోలు ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. వీరిలో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ 'వార్-2', ప్రశాంత్ నీల్ మూవీలను లైన్‌లో పెడుతున్నాడు. ఇక గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ దర్శకుడు బుచ్చిబాబు డైరెక్షన్‌లో 'పెద్ది' సినిమాలో నటిస్తున్నాడు. అయితే, ప్రతి సమ్మర్‌లో స్టార్ హీరోలు షూటింగ్‌లకు బ్రేక్ ఇచ్చివెకేషన్ వెళ్తుంటారు.కానీ,ఈసారి ఎన్టీ ఆర్,రామ్‌చరణ్ ఇద్దరు సమ్మర్ బ్రేక్‌లేదని చెబుతున్నారు. దీనికివారు కమిటైన సినిమాలను త్వరగా పూర్తిచేయాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్ ఈనెలలో ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ షూటింగ్‌లో జాయిన్ అవుతాడు. దీంతో మే నెలలో కూడా చిత్ర షూటింగ్‌లో ఆయన బిజీగా ఉండనున్నాడట. ఇక చరణ్ కూడా పెద్ది కంటిన్యూ షెడ్యూల్స్ తో బిజీగా ఉండనున్నాడట. దీంతో ఆయన కూడా బ్రేక్‌కు నోచెబుతున్నాడు. ఇలా ఇద్దరు స్టార్ హీరోలు వేసవి బ్రేక్ లేకుండా వర్క్ చేస్తుండటంతో అభిమానుల్లో ఈ చిత్రాలపై మరింత ఆసక్తి పెరుగుతోంది.

## ఆ కాంబో రిపీట్ చేస్తారా?

ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో అజిత్‌కుమార్ హీరోగా దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన సాలిడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామా "గుడ్ బ్యాడ్ అగ్లీ". ఇది రికార్డు బ్రేకింగ్ ఓపెనింగ్స్‌ని అందుకున్న సంగతి తెలిసిందే. అజిత్ కెరీర్లోనే భారీ ఓపెనింగ్స్ అందుకున్న చిత్రం ప్రస్తుతం అదరగొడుతుంది. మరి అజిత్‌కి ఒక ఫ్యాన్ బాయ్‌గా ఈ యంగ్ దర్శకుడు మంచి గిఫ్ట్ కూడా ఇచ్చాడని అభిమానులు మాట్లాడుకుంటున్నారు. అయితే ఇపుడు మళ్లీ ఇదే కాంబినేషన్ రిపీట్ కాబోతున్నట్టు కన్ఫర్మ్ అయ్యింది. అది కూడా ఈ సినిమాలోనే ఇందుకు హింట్‌ని దర్శకుడు ప్లాన్ చేసి చూపించాడు. సినిమా క్లైమాక్స్‌లో అజిత్ వచ్చే కార్ నెంబర్ ప్లేట్‌పై మళ్లీ తమ కాంబినేషన్‌లో సినిమా 2026లో ఉంటుంది అన్నట్టుగా హింట్ ఇచ్చేసారు. దీనితో ఇది పసిగట్టిన అజిత్ ఫ్యాన్స్ నెక్స్ట్ సినిమా కోసం ఎగ్జైటెడ్‌గా ఎదురు చూస్తున్నారు. మరి అది గుడ్ బ్యాడ్ అగ్లీకి సీక్వెల్‌గా ఉంటుందా? లేక కొత్త సినిమానా? అనేది తెలియాల్సి ఉంది.



## జక్కన్న.. చెక్కుతున్నాడు

మహేష్‌బాబు హీరోగా దర్శక దిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న భారీ చిత్రానికి గ్లోబల్ లెవెల్ హైప్ ఉంది. మహేష్ కెరీర్లో 29వ సినిమాగా అనేకమంది స్టార్ ఆర్టిస్టుల సమాహారంతో జక్కన్న తెరకెక్కిస్తున్న సాలిడ్ అడ్వెంచర్ థ్రిల్లర్‌పట్ల ఇపుడు అంతకంతకూ అంచనాలు పెరిగిపోతున్నాయి. ఈ బిగ్ ప్రాజెక్ట్ రిలీజ్‌పై ఇపుడు ఓ డేట్ వైరల్‌గా మారింది.

ఈ చిత్రాన్ని మేకర్స్ 2027 మార్చ్ 25న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయాలని లాక్ చేసినట్టుగా స్ట్రాంగ్ బజ్ వినిపిస్తుంది. ప్రస్తుతానికి ఆ డేట్‌నే టార్గెట్‌గా పెట్టుకొని సినిమా పనులు కంప్లీట్ చేస్తున్నారట. మరి దీనిపై మరింత క్లారిటీ బయటకి రావాల్సి ఉంది.



## చిరు.. సింపుల్ అండ్ గ్రేస్

టాలీవుడ్ లెజెండరీ చిరంజీవి హీరోగా, త్రిష హీరోయిన్‌గా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు వశిష్ఠ తెరకెక్కిస్తున్న భారీ ఫాంటసీ చిత్రం "విశ్వంభర". గత కొన్నాళ్ల నుంచి సినిమా అప్డేట్స్ కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్‌కి ఫైనల్‌గా ఫస్ట్ సింగిల్‌గా మ్యూజికల్ ట్రీట్‌ని అందించారు. మేకర్స్ రిలీజ్ చేసిన సాంగ్ ఇన్‌స్టంట్ చార్ట్ బస్టర్ అని చెప్పొచ్చు.

ఎన్నో ఏళ్ళ తర్వాత కీరవాణి మెగాస్టార్ కలయికలో వచ్చిన మొదటి సాంగ్ ట్రీట్ ఇచ్చేలా మొత్తం గ్యాప్‌ని ఫిల్ చేసే విధంగా అభిమానులకి పర్ఫెక్ట్ సాంగ్‌గా అనిపిస్తుంది.

రామ జోగయ్య శాస్త్రి ఇచ్చిన సాహిత్యం కూడా ఇందులో అద్భుతమనే చెప్పాలి. ఒకపక్క రామునిపై అదే రామునితో చిరంజీవికి కూడా పోలిక కడుతూ కొన్ని పదాలు పర్ఫెక్ట్‌గా వేశారు. కీరవాణి ఇచ్చిన బాణీ దానికి శంకర్ మహదేవన్ గొంతు మరింత ఆకర్షణగా నిలిచింది. సాంగ్‌లో మెగాస్టార్ మెరిసిపోతున్నాడు. తన మార్క్ సింపుల్ అండ్ గ్రేస్ స్టెప్స్‌తో ఎంతో అందంగా కనిపించారు. సాంగ్ విజువల్‌గా కూడా అద్భుతంగా ఉండేలా అనిపించింది. మెయిన్‌గా ఆర్ట్ వర్క్ మేకర్స్ నిర్మాణ విలువలు స్టన్నింగ్‌గా కనిపిస్తున్నాయి. మొత్తానికి విశ్వంభరనుంచి వచ్చిన ఈ సాంగ్ వినేందుకే కాకుండా అంచనాలు కూడా పెంచే విధంగా ఉందని చెప్పాలి.